RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 264 | గురువారం, మార్చి 05 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మినారాయణ, | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై దాడి

**- 101 మంది గల్లంతయినట్లు సమాచారం**



**కొలంబో,మార్చి 4 :** ఇజ్రాయెల్-అమెరికా కూటమి, ఇరాన్ మధ్య యుద్ధంతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ శ్రీలంక దక్షిణ తీరంలో ఇరాన్‌కు చెందిన నౌకపై జలాంతర్గామి దాడి జరిగింది. ఈ దాడిలో 101 మంది గల్లంతయ్యారు.

మిగతా2లో...

## ఐదోరోజూ పరస్పర దాడులు

ఇజ్రాయిల్ దాడులకు దీటుగా ఇరాన్ బాంబులు

టెహ్రాన్ ప్రార్థనా మందిరంలో ఖమేనీ భౌతిక కాయం

మూడ్రోజుల పాటు ప్రజల సందర్శనకు అనుమతి



2లో

## సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

**త్వరలోనే స్వయంగా డ్యామ్ ను సందర్శిస్తా**

**ప్రాజెక్టుల భూసేకరణకు 5000 కోట్లు**

**జూన్ 2 నాటికి భూసేకరణ పూర్తి**

**పాలెం వాగు ప్రాజెక్ట్ గేట్లు,రెగ్యులేటర్ సమస్యలను పరిష్కరిస్తా**

**ప్రాజెక్ట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో వెళ్లి సమీక్షించండి**

**అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు**



**హైదరాబాద్,మార్చి 4 :** సింగూర్ డ్యామ్ భద్రత ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరానికి ప్రాణాధారంగ నిలిచిన సింగూర్ ప్రాజెక్టు పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. స్వయంగా తాను సింగూర్ ప్రాజెక్టును సందర్శించి పరిస్థితిని పూర్తిస్థాయిలో సమీక్షిస్తానని ఆయన ప్రకటించారు. బుధవారం ఉదయం సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ సితక్క,వివేక్ వెంకటస్వామి లతో కలసి డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఆయన నీటి పారుదలశాఖ ఇంజినీర్లతో ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జంటనగరాలకు తాగునీటిని సరఫరా చేస్తూ, పరిసర ప్రాంతాలకు సాగునీరూ అందిస్తున్న సింగూర్ ప్రాజెక్టును పరిరక్షించడంతో పాటు పునరుద్ధరణ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని

మిగతా2లో...

## హోంమంత్రి అమిత్ షాతో సిఎం రేవంత్ భేటీ

**ఇటీవల నక్సల్స్ లొంగుబాటు తదితర విషయాల ప్రస్తావన**

**సిఎంను, డిజిపి బృందాన్ని అభినందించిన అమిత్ షా**






**న్యూఢిల్లీ,మార్చి 4 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతో ంది. బుధవారం రాత్రి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అందుకోసం అమిత్ షా నివాసానికి ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. సీఎం వెంట తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ ఐజీ సుమతి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ ఉన్నారు. ఇటీవల పలువురు మావోయిస్టు అగ్రనేతలు దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి తదితరులు తెలంగాణ ప్రభుత్వం

మిగతా2లో...

## యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి



**త్వరలోనే వివరాలు బయటపెడతాం**

**జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను పక్కన పెట్టారు**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్,మార్చి 4 (పిసిడబ్ల్యూ న్యూస్) : యంగ్ ఇండియా స్కూల్స్‌లో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదు.. అన్ని ఆధారాలు ఉన్నాయి. త్వరలో అన్ని బయట పెడుతానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్

మిగతా2లో...

## అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక

**● 6 లక్షల మంది మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీ ● ఈ నెల 8 నుంచి స్క్రీనింగ్ ప్రారంభం ● టీ డయాగ్నస్టిక్స్ ద్వారా ఒక్కొక్కరికీ 30 రకాల పరీక్షలు ● 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు ● ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**హైదరాబాద్,మార్చి 4 :** రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రారంభించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు సూచించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యశాఖ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ

మిగతా2లో...



## డీఎంకెతో కుదిరిన సీట్ల పంపకం

**కాంగ్రెస్‌కు 28 అసెంబ్లీ..ఒక రాజ్యసభ సీటు**

**చెన్నై,మార్చి 4 :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో చిరకాల భాగస్వామ్య పక్షమైన డీఎంకేతో కాంగ్రెస్ మరోసారి కలిసి పోటీ చేయడం ఖాయమైంది. సీట్ల పంపకాల్లో భాగంగా కాంగ్రెస్‌కు 28 అసెంబ్లీ సీట్లతో పాటు ఒక రాజ్యసభ సీటును డీఎంకే ఆఫర్ చేసింది. ఇందుకు కాంగ్రెస్ సుముఖత వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. సీట్ల పంపకాల అంశంపై డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌తో కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఫోనులో మాట్లాడినట్టు చెబుతున్నారు. తమిళనాడులో 234 అసెంబ్లీ

మిగతా2లో...

## రాజ్యసభకు నితీశ్ కుమార్

**బీహార్ రాజకీయాల్లోకి తనయుడి రాక**



**పాట్నా,మార్చి 4 :** బిహార్ రాజకీయాలు కీలక మలుపు తిరగబోతున్నాయని తెలుస్తోంది. తాజా ప్రచారం చూస్తుంటే ఔననే అనిపిస్తోంది. బిహార్ సీఎంగా ఉన్న నితీష్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేసి, రాజ్య సభకు వెళ్లబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే బిహార్ రాజకీయాల్లో సంచలనం రేగడం ఖాయం. ప్రస్తుతం ఎన్డీయే ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం కొలువుదీరి ఉంది. బిహార్‌లో నితీష్ కుమార్ (జేడీయూ) సీఎంగా కొనసాగు తున్నారు. ఒప్పందంలో భాగంగా ఆయనకు సీఎం పదవి దక్కింది. కానీ, కూటమిలోని బీజేపీకి ఎక్కువ అసెంబ్లీ స్థానాలున్నాయి. 243 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్డీయేకు 202 సీట్లున్నాయి. అందులో అత్యధికంగా బీజేపీకి 89, ఆ తర్వాత జేడీయూకు 85, కూటమిలోని మిగతా పార్టీలకు 28 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ తప్పుకొంటారనే ప్రచారం జరుగుతోంది. ఆయనను రాజ్యసభకు పంపాలని జేడీయూ, బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం

మిగతా2లో...

## 99 రోజుల పాటు 'ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక'

**కార్యక్రమం విజయవంతంపై సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్**



**హైదరాబాద్,మార్చి 4 :** మార్చి 6 నుంచి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుజిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి

మిగతా2లో...

## జైలు నుంచి విడుదలయిన బాల్క సుమన్ తదితరులు



**క్యాతన్‌పల్లిలో మంత్రి వివేక గూండాగిరీ**


**మీడియా ముందు బాల్క సుమన్ ఆరోపణలు**

**ఆదిలాబాద్,మార్చి 4 :** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదిలాబాద్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నిక సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ సహా బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులో

మిగతా2లో...

## వేట్లపాలెం ఘటనలో మరొకరు మృతి

**- 25కు చేరిన మృతుల సంఖ్య**



**కాకినాడ,మార్చి 4 :** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలు డులో మృతుల సంఖ్య రోజు రోజుకు పెరుగు తుంది. పంట పొలాల మధ్య నెలకొల్పి తయారీ కేంద్రంలో ఫిబ్రవరి 28న

మిగతా2లో...

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన స్పష్టం చేశారు. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థతో పాటు, రాష్ట్ర అధికారుల నుంచి భద్రతా పరిస్థితిపై హెచ్చరికలు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించేందుకు తక్షణ సాంకేతిక జోక్యాలు, నీటిమట్టం దిగువన అండర్‌వాటర్ పరిశీలనలు, మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్న సింగూర్ డ్యామ్ పై 2025 మధ్యకాలం నుండే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ఆ సమయంలో నిర్వహించిన అంచనాల్లో ఎంబాంక్మెంట్‌లో చీలికలు, స్లోప్ ఎరోషన్, రివెట్ మెంట్ నష్టం, ప్లంజ్ పూల్ సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇవి దిగువ ప్రాంతాల్లో వరద ముప్పుకు దారితీసే అవకాశాలపై ఆందోళనలు రేకెత్తించాయన్నారు. 29.91 టీఎంసీల స్థూల సామర్థ్యం గల ఈ రిజర్వాయర్ ప్రతీ సంవత్సరం హైదరాబాద్‌కు 6,7 టీఎంసీల నీటిని సరఫరా చేస్తోందని ఆయన తెలిపారు. డ్యామ్ భద్రత విషయం లో పూర్తి బలోపేతం జరిగే వరకు అధిక ప్రమాదం కలిగించే ఆపరేషన్లు నిలిపివేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బండ్ దిగువన నీటిని పూర్తిగా వదలకుండా దాగి ఉన్న నష్టాలను గుర్తించేందుకు సోనార్ పరీక్షలు మరియు అండర్‌వాటర్ సర్వేలు చేపట్టి 2,3 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. త్వరలోనే స్వయంగా ఆనకట్టను సందర్శిస్తానని ప్రకటించిన ఆయన, ఒకే సీజన్‌లో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు, పంటల విరామం రాకుండా చూడాలన్నారు. ఇదే సమయంలో సింగూర్ కాలువ లైనింగ్ పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. మొత్తం 13 కి.మీ.లో 9 కి.మీ. పూర్తయ్యాయి; మిగిలిన 4 కి.మీ.ను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గత ఆగస్టులో నిల్వలను భద్ర పరిమితులకు కట్టడి చేసి, నియంత్రిత నీటి విడుదలలు ప్రారంభించినప్పుడు ఆనకట్టపై ముప్పు స్థాయి పెరిగిందని, డిసెంబర్ నాటికి దశలవారీగా ములుగు జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా పాలెం వాగు గేట్లు,రెగ్యులేటర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాలెంవాగు పరిస్థితిని క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి నివేదికను సమర్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలకు గాను అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం 5,000 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. జూన్ 2 వ తేదీ వరకు భూసేకరణ పూర్తి చేయాలని నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన సింగూరు ప్రాజెక్టు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ, మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారులు, , ఇంజనీరింగ్ శాఖ ముఖ్య అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సింగూరు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ ఉత్తమ్ కుమార్ రెడ్డి వివేక్ వెంకటస్వామిలు చర్చించారు. డ్యామ్ సేఫ్టీ ప్రభుత్వానికి ఎంతో ప్రాధాన్యత అంశం అన్నారు. నేషనల్ డ్యామ్ సెక్యూరిటీ సంస్థ రూపొందించిన నిబంధనల మేరకు సింగూర్ డ్యాం ను పరిరక్షించాలని మంత్రులు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. సింగూరు డ్యామ్ సేఫ్టీ నిర్మాణ పనులపై టెక్నికల్ కమిటీని నియమించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులకు సూచించారు.సింగూరు ప్రాజెక్టు కాలువల లైనింగ్ పనులను జూన్ 26 లోగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. సింగూర్ ప్రాజెక్టు సుందరీకరణ , పరిరక్షణ పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఆందోల్‌లో చిన్న నీటి ప్రాజెక్టులైనా చెరువుల పునరుద్ధరణ పనుల టెండర్లను పూర్తి చేసి ఈ సీజన్లో రైతులకు సాగునీరు అందించాలని ఆదేశించారు.

# అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకూ 99 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దిశానిర్దేశర చేశారు. హాస్పిటళ్లలో రోజువారీ వైద్య సేవలకు ఆటంకం కలగకుండా 99 డేస్ యాక్షన్ ఎ÷-లాన్ ఉండాలని సూచించారు. అధికారులు రూపొందించిన ప్రణాళికను స్వల్ప మార్పులతో మంత్రి ఆమోదించారు. మొత్తం 4 దశల్లో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. తొలి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి కేంద్రీకరించనున్నారు. హాస్పిటళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, పెండింగ్ ¸÷ల్లై పరిష్కారం, ఆస్తుల వెరిఫికేషన్ వంటి పరిపాలనా పరమైన అంశాలను చక్కదిద్దడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ, పాఠశాలలు, అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళల హెల్త్ ప్రొ÷ఫైల్ తయారీ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కో మహిళకు మొత్తం 30 రకాల పరీక్షలు చేయనున్నారు. మార్చి 8 నుంచి మూడు దశల్లో సుమారు 46 లక్షల మంది మహిళలకు పరీక్షలు చేయనున్నారు. తొలి దశలో ప్రతి జిల్లా నుంచి 5 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రెండో దశలో మరో 10 మండలాల్లో, చివరి దశలో మిగిలిన అన్ని మండలాల్లో స్క్రీనింగ్ చేపట్టనున్నారు. మొత్తం స్క్రీనింగ్‌ను 6 నెలల్లో పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ప్రజాపాలన రెండో దశను ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ 15 రోజుల్లో అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, కేన్సర్ వంటి వాటిని గుర్తించేందుకు సబ్ సెంటర్ల పరిధిలో విస్తృతమైన స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తారు. జిల్లా డే కేర్ కేన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవలను మ్యాపింగ్ చేయడంతో పాటు, డయాలసిస్ రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు తప్పనిసరి చేయాలని మంత్రి ఆదేశించారు.

# డిఎంకెతో కుదిరిన సీట్ల పంపకం

(మొదటి పేజీ తరువాయి)

స్థానాలు ఉండగా, డీఎంకేతో కూటిమిలో భాగంగా 30 సీట్లకు తగ్గేది లేదని కాంగ్రెస్ పట్టుబడుతూ వచ్చింది. దీంతో సీట్ల పంపకాలపై పరిష్కారానికి డీఎంకేతో సంప్రదింపులు జరిపే బాధ్యతను కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరానికి పార్టీ అధిష్ఠానం అప్పగించింది. కాగా, తమిళనాడు ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవ్రల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ తొలిసారి ఎన్నికల బరిలోకి దిగనుంది. డీఎంకేతో కలిసి పోటీ చేసేందుకు ఆప్ నిర్ణయం తీసుకుంది. సీట్ల పంపకాలపై ఆ పార్టీతో చర్చలు జరుపుతోంది. దీనిపై తమిళనాడు ఆప్ కన్వీనర్ ఎస్ఏఎన్ వశీగరణ్ మీడియాతో మాట్లాడుతూ, డీఎంకే సమన్వయ కమిటీని కలిసామని, కొన్ని సీట్లు అడిగామని చెప్పారు. బీజేపీని అడ్డుకోవడానికి బలమైన కూటమి అవసరమన్నారు. గత పర్యాయం పార్లమెంటు ఎన్నికల్లో బలమైన విపక్ష కూటమి ఏర్పడిందని, అందులో ఆప్ కూడా ఉందని గుర్తుచేశారు. తమిళనాడులో డీఎంకేతో పొత్తుతో ముందుకు వెళ్లాలనుంటున్నామనీ, కేజ్రీవాల్ సైతం ఎంకే స్టాలిన్‌తో మాట్లాడతారని, కచ్చితంగా తమ పార్టీకి గణనీయమైన సీట్లు దక్కుతాయని ఆశిస్తున్నామని చెప్పారు. దక్షిణాదిన ఆప్ భారీ ఓపినింగ్స్ రాబట్టుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# రాజ్యసభకు నితీశ్ కుమార్

(మొదటి పేజీ తరువాయి)

ప్రకారం దీనికి కావాల్సిన పక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. జేడీయూ కూడా దీనిపై అంగీకారం తెలిపింది. రాజ్యసభకు నితీష్ నామినేషన్ వేసేందుకు తగిన పత్రాలు కూడా సిద్ధమయ్యాయి. ఆయన సంతకం పెడితే చాలు.. నామినేషన్ వేసేందుకు రంగం సిద్ధమైంది. బిహార్ నుంచి జేడీయూ తరఫున రెండు రాజ్యసభ స్థానాలకు అవకాశం ఉంది. అందులో రామనాథ్ ఠాకూర్‌ను ఒక అభ్యర్థిగా ఖరారు చేశారు. రెండో అభ్యర్థి విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ రెండో స్థానంలోనే నితీష్ రాజ్యసభకు వెళ్లే అవకాశం ఉంది. నితీష్ దీనికి పూర్తిగా అంగీకరిస్తే గురువారం నాడే నామినేషన్ దాఖలు చేస్తారు. ఇదే జరిగితే నితీష్ బిహార్‌లో చేపట్టబోయే మలిదశ 'సమృద్ధి యాత్ర' వాయిదా పడొచ్చు. ఈ యాత్ర ఈ నెల 8న ప్రారంభం కావాలి. నితీష్ రాజ్యసభకు వెళ్తే సీఎం పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. దీంతో బిహార్‌కు కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకోవాలి. ఈసారి ఆ స్థానాన్ని కూటమిలో అత్యధిక స్థానాలున్న బీజేపీ తీసుకుంటుంది. ఆ పార్టీ అభ్యర్థి నూతన సీఎం అవుతారు. రాష్ట్ర రాజకీయాల నుంచి నితీష్ జాతీయ రాజకీయాల్లోకి అడుగుపెట్టాలనుకోవడం కూడా ఆయన రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకోవడానికి కారణమని తెలుస్తోంది. దీనిపై త్వరలోనే స్పష్టత రానుంది. ఆయన కుమారుడు రాష్ట్ర రాజకీయాల్లో వస్తున్నారని కూడా తెలుస్తోంది. అందుకే ఆయన జాతీయ రాజకీయాలకు దగ్గరవుతున్నారని ప్రచారం.

# జైలు నుంచి విడుదలయిన బాల్క సుమన్ తదితరులు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా సెషన్స్ కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేయడంతో ఆయన బయటకొచ్చారు. బాల్క సుమన్‌తో పాటు రాజారెడ్డి, అనిల్, లక్ష్మీకాంత్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా క్యాతనపల్లి మున్సిపల్ ఆఫీసుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌ను ఎలా పంపించారని అడిగితే పోలీసులు తమపై లాఠీ చార్జి చేశారని పేర్కొన్నారు. వాళ్లు దాడి చేస్తే.. మాపైనే రివర్స్‌లో కేసు పెట్టారని మండిపడ్డారు. ఈ ఘటనలో 22 మందిపై అక్రమ కేసులు పెట్టారని చెప్పారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో కేవలం 7 స్థానాల్లో మాత్రమే గెలిచిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ పీఠం ఎలా వస్తుందని మండిపడ్డారు. ప్రజా తీర్పును మంత్రి వివేక్ గౌరవించడం లేదని విమర్శించారు. జిల్లాలోని కలెక్టర్ నుంచి తహశీల్దార్ వరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగుల్లా కాకుండా విశాఖ ఇండస్ట్రీస్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో వికృత క్రీడ ప్రారంభించారని బాల్క సుమన్ అన్నారు. జైలు లోపల కూడా తమను ఇబ్బంది పెట్టారని వెల్లడించారు. నిన్న హోలీ, ఇవాళ నా కొడుకు పుట్టిన రోజు.. ఈ టైమ్‌లో నన్ను ఇంట్లో లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ కక్ష సాధింపు చర్యలకు దిగలేదని తెలిపారు. అందర్నీ కలుపుకుపోయాం తప్ప.. కక్ష సాధింపు చేయలేదని స్పష్టం చేశారు. నన్ను జైలులో పెట్టారు కదా.. ఇప్పుడు కడుపు మంట తగ్గిందని అనుకుంటున్నా అని అన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికను ఇప్పటికైనా సవ్యంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# హిందూ పండగలంటే చిన్న చూపెందుకు..?

## • సిఎం రేవంత్‌ను ప్రశ్నించిన రాజాసింగ్

**హైదరాబాద్,మార్చి 4** :హిందు పండుగలు, ముస్లింల పండుగల మధ్య తెలంగాణ ప్రభుత్వం తేడాలు ఎందుకు చూపిస్తోందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. అలాగే హిందూ పండగలపై చిన్నచూపెందుకని అన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లింలకు ఇఫ్తార్ ఇచ్చినట్లుగానే హిందువుల కోసం ప్రత్యేక వేడుకలు చేసేలా కాంగ్రెస్ సర్కార్ ప్రకటన చేసేలా చూడాలని కోరారు. రంజాన్ కోసం ఇఫ్తార్ మాదిరిగా హిందువుల కోసం నవరాత్రి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ముస్లింల ఓట్ల కోసం ఇఫ్తార్ వేడుకలను చేసే నేతలకు హిందువుల ఓట్లు అవసరం లేదా అని ప్రశ్నించారు. ముస్లింల ఓట్ల గురించి టోపీ పెట్టుకొనే రాజకీయ పార్టీలకు హిందువులు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే రాజాసింగ్ సూచించారు.

# శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

మరో 78 మంది గాయపడినట్టు శ్రీలంక నేవీ, రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు బుధవారంనాడు తెలిపాయి. వీరిలో 32 మంది పరిస్థితి తీవ్రంగా ఉందని పేర్కొన్నాయి. కాగా, 180 మందితో ఉన్న ఐఆర్ఐఎస్ దేనా నౌక మునిగిపోతున్నట్టు తమకు సమాచారం రావడంతో వెంటనే సహాయక సిబ్బందిని రంగంలోకి దించినట్టు విదేశాంగ మంత్రి విజిత హెరాథ్ తెలిపారు. నౌక వేగంగా మునిగిపోతున్న సమయంలో 32 మందిని సిబ్బంది రక్షించారు. గాలె నగర సమీపంలో దక్షిణ తీరానికి కొద్ది దూరంలో ఈ దాడి జరిగింది. క్షతగాత్రులను గాలేలోని స్థానిక ఆసుపత్రికి తరలించారు. సబ్‌మెరైన్‌తో దాడి జరిపిందెవరనేది వెంటనే వెల్లడి కాలేదు. ఐఆర్ఐఎస్ దేనా నౌక విశాఖలో జరిగిన నావికా విన్యాసాల్లో పాల్గొని తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది.

# ఐదోరోజూ పరస్పర దాడులు

**టెహ్రాన్,మార్చి 4** : ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త కూటమి మధ్య యుద్ధం ఐదోరోజైన బుధవారంనాడు మరింత తీవ్రమైంది. దీంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇరాన్ క్షిపణి లాంచర్లు, ఆయుధ ఫ్యాక్టరీలను టార్గెట్ చేస్తూ ఇజ్రాయెల్ దాడులు జరుపుతోంది. ఇరాన్‌లోని ఉర్మియా, కెర్మాన్‌షా నగరాలకు కూడా దాడులను విస్తరించింది. తూర్పు టెహ్రాన్‌లో భారీ పేలుడు శబ్దాలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఇజ్రాయెల్‌తో సహా గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై డజన్ల కొద్దీ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో ఇరాక్ దాడులు కొనసాగిస్తోంది. ఇరాన్ క్షిపణులు సౌదీలోని ఎంబసీని, దుబాయ్‌లోని యూఎస్ కాన్సులేట్‌ను ఢీకొట్టాయి. ఖతార్‌లోని అల్ ఉదేద్ ఎయిర్‌బేస్‌పై కూడా ఇరాన్ క్షిపణి దాడి జరిగింది. కెర్మాన్ సిటీ శివార్లలో ఇజ్రాయెల్‌కు చెందిన హెర్మేస్ డ్రోన్‌ను కూల్చేసినట్టు కెర్మాన్ ప్రావిన్స్‌లోని ఐఆర్‌జీసీ ప్రాంతీయ విభాగం తెలిపింది. గత 24 గంటల్లో మూడు హెర్మేస్ డ్రోన్‌లను కూల్చేసినట్టు ప్రకటించింది. మధ్యప్రాచ్యంలోని ఇరాక్ 'ఎర్బిల్ బేస్', కువైట్‌లోని అలీ అల్ సలేమ్ ఎయిర్‌బేస్, అరిఫ్‌జాన్ ఎయిర్ బేస్ సహా అమెరికా సైనిక స్థావరాలపై ఇంతవరకూ 230 డ్రోన్లు పేల్చినట్టు తెలిపింది. ఇజ్రాయెల్ గత శనివారంనాడు టెహ్రాన్‌పై దాడులు ప్రారంభించినప్పటి ఇంతవరకూ ఇరాన్‌లో 800 మంది వరకూ ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు చెబుతున్నారు. కాగా, ఐదు రోజుల్లో ఇరాన్‌లోని 1,700 లక్ష్యాలపై దాడులు చేసినట్టు యునైటెడ్ స్టేట్స్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. వీటిలో నావికాదళ నౌకలు, సబ్‌మెరీన్లు, యాంటీ షిప్ క్షిపణి వ్యవస్థలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు కూడా ఉన్నాయని వెల్లడించింది. కాగా, ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అల్ ఖమేనీకి ప్రజలు బుధవారం రాత్రి నుంచి మూడు రోజులు నివాళులు అర్పించనున్నాయి. పేటికలో ఉంచిన ఆయన మృతదేహాన్ని టెహ్రాన్‌లోని ప్రార్థనా మందిరంలో ఉంచనున్నారు.

# హోంమంత్రి అమిత్ షాతో సిఎం రేవంత్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఎదుట లొంగిపో యారు. ఈ విషయాన్ని సిఎం రేవంత్, డిజిపిలు ,అమిత్ షాకు వివరించినట్లు తెలుస్తోంది. తెలంగాణకు సంబంధించి నక్సల్స్ నిర్మూలన జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా సిఎం రేవంత్‌ను, డిజిపి బృందాన్ని అభినందిం చారు. దేశంలో మావోయి స్టులు నిర్మూలించేందుకు కేంద్రం నిర్దేశిరచుకున్న లక్ష్యం ఆపరేషన్ కగార్ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ.. మార్చి మొదటి వారంలో అగ్రనేతలంతా ఒకేసారి తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. అలాగే మావోయిస్ట్ పార్టీ కార్యదర్శి గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు నేపాల్‌లో ఉన్నారంటూ వార్త కథనాలు వెలువడ్డాయి. ఆయన ప్రస్తుతం వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని సదరు కథనాల్లో స్పష్టం చేశారు. ఆయన్ని స్వదేశం తీసుకొచ్చేందుకు తెలంగాణ పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారాంటూ ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉన్న గణపతి లొంగిపోవాలంటూ ఆయన సోదరుడు ఇప్పటికే మీడియా ద్వారా కోరిన విషయం విదితమే. ఈ మావోయిస్ట్ అగ్రనేతలు ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులు ఎదుట లొంగిపోయారు. వీరి లొంగుబాటులో తెలంగాణ పోలీసులు అత్యంత కీలకంగా వ్యవహరించారనే ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో డీజీపీతోపాటు సుమతి, విజయ్ కుమార్‌లను అమిత్ షా స్వయంగా అభినందించారని తెలుస్తోంది.

# వేట్లపాలెం ఘటనలో మరోకరు మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 23 మంది సజీవ దహనం కాగా మరో 15 మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రుల పాలయ్యారు. ఈ ఘటనలో బుధవారం కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ వీర శ్రీను (39) అనే వ్యక్తి మృతి చెందారు. దీంతో ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 25కు చేరింది. మంగళవారం ఇదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లోవరాజు మరణించిన విషయం విదితమే. తీవ్రంగా గాయపడిన మిగిలిన ఐదుగురు క్షతగాత్రులకు వైద్య సేవలు కొనసాగుతున్నాయి. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# 99 రోజుల పాటు 'ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక'

(మొదటి పేజీ తరువాయి)

శాఖ స్పెషల్ సి.ఎస్. సంజయ్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి టి .కె. శ్రీదేవి, ప్రణాళిక శాఖ ప్రత్యేక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తదితరులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ.ఎస్ మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రితో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 12 వ తేదీన ఆయా జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు , సర్పంచులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఇందుకుగాను పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాయని అన్నారు. ఈ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ, మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని మరోసారి తెలిపారు. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు తగు మార్గ దర్శకాలను జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

రావు అన్నారు. ప్రభుత్వ పనితీరుపై హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. యంగ్ ఇండియా స్కూల్స్‌లో ఎవరికి ఎక్కువ టెండర్లు ఇచ్చారో అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. పరిపాలనలో ముఖ్యమంత్రికి పట్టు రావడం లేదని.. మేము ప్రతిపక్షంగా సక్సెస్ అయ్యామని పేర్కొన్నారు. ఖమ్మంకు కేటీఆర్ వెళ్లారు.. ఇప్పుడు స్థలాలు ఇస్తాం.. ఇండ్లు కట్టిస్తాం అన్నారు. నేను శారదా పీఠం వెళ్లాను.. అది ఆపుతున్నాం అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వెళ్లాం. వెంటనే ముఖ్యమంత్రి కూడా వెళ్లారు. హెల్త్ సిటీకి వెళ్లాం ప్రతి దానికి మేము వెళ్లాక స్పందిస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. జర్నలిస్టుల హెల్త్ స్కీంను గాలికి వదిలేశారని.. మేము ఉన్నప్పుడు ప్రత్యేక జీవో ఇచ్చాం. ఉద్యోగులకు ఎలా ఉండేదో అలానే జర్నలిస్టులకు ఉండేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మేనల్లుడి మనుషులు నియో పోలీస్‌లో అక్రమ మైనింగ్ చేస్తున్నారు. మొబైల్ క్రషింగ్ ప్లాంట్‌కు మాత్రమే నిబంధనలుండగా ఫిక్స్డ్ క్రషింగ్ ప్లాంట్ నియోపోలీస్‌లో పెట్టారు. ల్యాండ్ లీజుకు ఇస్తే 6 నుంచి 7 శాతం ఫీజు కట్టాలి. లెటర్‌లో పది ఎకరాలు ఇస్తే 15 ఎకరాల్లో మైనింగ్ జరుగుతోందని.. 15 లక్షల క్యూబిక్ మీటర్ల బండకు ఫీజు ఎగ్గొట్టారని హరీష్ రావు ఆరోపించారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# నేరేళ్ల బాధితుల ఇంటికెళ్ళి పరామర్శించిన తీన్మార్ మల్లన్న

**- న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం..**
**- రేపటి మా ప్రభుత్వంలో ఎస్పీ విశ్వజిత్ కంపాటి,ఎస్సై రవీందర్ తాటా తీస్తాం అని హెచ్చరిక.**




(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 4:- రాజన్న సిరిసిల్ల జిల్లా నేరేళ్ల గ్రామంలో 2017లో జరిగిన పోలీస్ హింస ఘటనలోనీ బాధితులను తెలంగాణ రాజ్యాధికార పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నేడు వారింటికి వెళ్లి పరామర్శించారు. ఆ సమయంలో జరిగిన ఘటనలో పోలీసులు అమానుషంగా థర్డ్ డిగ్రీ ఇచ్చారని బాధితులు గుర్తుచేసుకుంటూ తమకు ఇప్పటికీ న్యాయం జరగలేదని ఏ ప్రజా ప్రతినిధి కూడా తమను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2017

**ఘటనపై బాధితుల వేదన..!**

2017లో ఇసుక లారీ దహనం ఘటన కేసులో నేరెళ్ల గ్రామానికి చెందిన పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని దాదాపు ఐదు రోజుల పాటు పోలీస్ స్టేషన్‌లో ఉంచి థర్డ్ డిగ్రీ పద్ధతిలో చిత్రహింసలు పెట్టినట్లు బాధితులు తెలిపారు. ఆ సమయంలో జరిగిన దారుణ ఘటన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే.ఐతే ఈ ఘటనను కాంగ్రెస్,బీజేపీ నేతలు రాజకీయం వాడుకొని అధికారంలోకి వచ్చారు గాని తమకు ఇప్పటి వరకు న్యాయం చేయలేదని,కారకులపై చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హామీలు ఇచ్చి అమలు చేయలేదని ఆరోపణ. బాధితులు మాట్లాడుతూ.. గతంలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి తమను కలిసి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బాధ్యులైన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు వాపోయారు. అలాగే లోక్‌సభ ఎన్నికల సమయంలో బీజేపీ నాయకుడు బండి సంజయ్ కూడా తమకు న్యాయం జరిగే వరకు తమ పక్షాన నిలబడతానని హామీ ఇచ్చారని, కానీ ఎంపీగా గెలిచి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత కూడా తమకు న్యాయం చేయడం కొరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు పేర్కొన్నారు. ..పోలీస్ అధికారులపై చర్యలు కోరిన బాధితులు..ఈ ఘటనలో అప్పటి ఎస్పీ విశ్వజిత్ కంపాటి, ఎస్ఐ రవీందర్ పాత్రపై పూర్తి విచారణ జరిపి ఆ ఇద్దరిపై మారుతి మిగతా పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు తీన్మార్ మల్లన్నను కోరారు. తమను రాజకీయంగా ఉపయోగించుకొని తరువాత పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ..ప్రభుత్వానికి మల్లన్న హెచ్చరిక.. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ నేరెండ్ల ఘటన బాధితులకు తక్షణ న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఈ కేసులో బాధ్యులైన పోలీస్ అధికారులపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

బాధితులకు న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తి ప్రభుత్వం నుంచి సమాధానం కోరుతానని హామీ ఇచ్చారు. ..ఉద్యమం కొనసాగుతుందన్న సంకేతం..

నేరెండ్ల ఘటనపై న్యాయం జరిగే వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ బాధితుల పక్షాన నిలబడుతుందని మల్లన్న స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా అన్ని వేదికలలో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.


# ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో నిబంధనల ఉల్లంఘనలపై బీఆర్ఎస్ ఫిర్యాదు



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 4:- ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో ఎన్నికల నిబంధనలు తుంగలో తొక్కారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్‌లకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రక్రియలో రిటర్నింగ్ అధికారి, ఆర్‌డీఓ అనంతరెడ్డి, ఏసీపీ రాజు వ్యవహరించిన తీరు పక్షపాతపూరితంగా ఉందని ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా నియమావళి ప్రకారం పాటించాల్సిన పద్ధతులను విస్మరించి, కొంతమంది కౌన్సిలర్లపై ఒత్తిడి తీసుకొచ్చారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విధానాలను కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారులే నిబంధనలను ఉల్లంఘించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని అన్నారు. ఈ నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి, ఆర్‌డీఓ అనంతరెడ్డి, ఏసీపీ రాజును వెంటనే విధుల నుంచి తొలగించి, సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఎన్నికల పారదర్శకతను కాపాడుతూ ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టాలని వారు జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్‌లను కోరారు.ఈ ఘటనపై అధికార వర్గాలు ఎలా స్పందిస్తాయన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి తో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రదానోత్సవం

**- జి. విఠల్ గ్రాండ్ మాస్టర్**
**- వడ్లకొండ రాజశేఖర్ గౌడ్**







( హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఎల్బీనగర్ )

శరీర దారుఢ్యానికి, మానసికోల్లాసానికి కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని యొద్ధ గొజుర్యు స్పోర్ట్స్ కరాటే డు ఆర్గనైజేషన్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాధోశ్యామ్ తివారి అన్నారు. యొద్ధ గొజుర్యు స్పోర్ట్స్ కరాటే డు ఆర్గనైజేషన్ ఇండియా మాస్టర్ బి.రాము ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజక వర్గం మన్సూరాబాద్ లోని నాగార్జున హైస్కూల్ ఆవరణలో ఆది వారం ఉదయం కరాటే విద్యార్థులకు బ్లాక్ బెల్టుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. బెల్టుల ప్రధానోత్సవానికి రాధేశ్యామ్ తివారి, గ్రాండ్ మాస్టర్ విఠల్, నాగార్జున హైస్కూల్ ప్రిన్సిపల్ మురళి తదితరులు హాజరై కరాటే విద్యార్థులకు బ్లాక్ బెల్టులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే శిక్షణ పొందడం ద్వారా మానసికంగానే కాకుండా శారీరంగా కూడా ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. క్రీడారంగాల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు కూడా సాధించవచ్చునని పేర్కొన్నారు. స్పోర్ట్స్ కోటాలో ఎంతో మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలను సాధించి ఉన్నత స్థాయిల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. ప్రతిఒక్కరూ కరాటే శిక్షణ పొందాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు బ్లాక్ బెల్టులను అందజేసి అభినందించారు. మాస్టర్ బి.రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాస్టర్లు వి.రాజశేఖర్, తీగల శ్రీనివాస్, బి.రాము, ఎ.సతీష్, ఎం.అరుణ్, అధిక సంఖ్యలో కరాటే విద్యార్థులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నా..... మాట!

కాంగ్రెస్ పార్టీకి కష్టకాలం మొదలైంది,
తెలంగాణ రైతులకు గడ్డుకాలమే ఎదురవుతుంది!
ఎన్ని ప్రభుత్వాలు మారిన....?
ప్రజల స్థితి,గతులను మార్చలేక పోతున్నాయి..
భూదాన్ భూముల్లో ఇండ్లు కట్టుకున్నా పేదల ఇండ్లను నేలా మట్టం చేసి,వందల కుటుంబాలను రోడ్డున పడేశారు..ఒక్కప్పుడు కాంగ్రెస్ పార్టీ భూ సంస్కరణలు చేసి,
భూమిలేని నిరుపేదలకు భూములిచ్చి,భూ సీలింగ్ యాక్ట్ అమలు చేసింది..ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఎంతోమంది పేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చింది..ఇప్పుడున్నా కాంగ్రెస్ పార్టీని చూస్తే,ఒక్కప్పటి హస్తం పార్టీ కాదని తేటతెల్లం అవుతుంది..
కట్టర్ కాంగ్రెస్ పార్టీ,కల్తీ అయినట్టుగా కనిపిస్తుంది!
పదేండ్లు,గులాభీ ప్రభుత్వం చేసిన అరాచకాలను భరించలేకనే ప్రజలు హస్తం పార్టీకి అధికారాన్ని అందించారు..పదేండ్లు అరిగోస పడ్డ ప్రజలకు,మళ్ళీ అదే పరిస్థితి దాపూరిస్తుంటే,
మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు ఉంది,
తెలంగాణ ప్రజల పరిస్థితి...
**పెద్దపల్లి రాజన్న... జవశ్రీశ్రీ:9848174314**

# ములుగు జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై మంత్రుల సమీక్ష







(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 4:-ములుగు జిల్లాలో కొనసాగుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొ న్నారు. ప్రాజెక్టుల పనుల ప్రగతి, నిధుల వినియోగం, ఎదురవుతున్న అడ్డంకులపై అధికారులు వివరాలు సమర్పించారు.పనులను వేగవంతం చేసి రైతులకు త్వరితగతిన నీటిని అందించాలనే లక్ష్యంతో చర్చలు జరిపిన మంత్రి, నిర్ణీత గడువుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న ప్రధాన ప్రాజెక్టుల పనుల స్థితిగతులు, నిధుల విడుదల, అధికారులు వివరణ ఇచ్చారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాలో సాగునీటి వసతులు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఎన్ఆర్ లక్ష్మణ్ రావు నేతృత్వంలో హోలీ వేడుకలు



హైదరాబాద్, మార్చి 04: బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో బుధవారం పబ్లిక్ గార్డెన్స్‌లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి హోలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సాంప్రదాయ రంగులు చల్లు కుని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుక వివిధ వయసుల పౌరులలో కమ్యూనిటీ బంధం మరియు సాంస్కృతిక ఐక్యతను నొక్కి చెప్పింది. కిషన్ గుంజ్ నాలా ప్రాంతం లో స్థానిక నివాసితులతో కలసి ఆయన హోలీ జరుపుకున్నారు. సమాజ సంబంధాలను బలోపేతం చేయడం మరియు అట్టడుగు స్థాయిలో పండుగ స్ఫూర్తిని పంచుకోవడంపై దృష్టి ఆయన దృష్టి సారించారు.ఈ సందర్భంగా ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు తన హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యత, సామరస్యం, సామూహిక వేడుక యొక్క ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు.

# పారిశుద్ధ కార్మికుల పని వేళల్లో మార్పు తీసుకురావాలి

**- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్**



హైదరాబాద్ స్టేట్ న్యూస్ ప్రతినిధి ఎల్బీనగర్

జిహెచ్ఎంసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఎండాకాలం తీవ్రత పెరిగిన సందర్భంగా పని గంటలలో మార్పు చేసి ఎండలు తీవ్రం కాకముందే పని ముగించుకొని ఇంటికి వెళ్లే విధంగా పని సమయంలో మార్పు చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్ గారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి లో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు అనేక కష్టనష్టాలకు ఓర్చి ఉదయమే ఆరు గంటలకు పని ప్రారంభించి హైదరాబాద్ నగర రోడ్లు ఊడుస్తూ శుభ్రంగా ఉంచుతూ నగర ప్రజలకు అనారోగ్యాలు రాకుండా, ఆరోగ్యంగా ఉండేందుకు వాళ్ళ శ్రమను వెలకట్ట లేనిదని, వారు చాలీచాలని వేతనంతో పనిచేస్తున్న కనీసం వారికి వింటర్ సీజన్ వాతావరణ మార్పులు వచ్చినప్పుడల్లా వారి పని చేసే సమయంలో మార్పులు చేసే విధంగా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని అదేవిధంగా ఇప్పుడు ఎండలు తీవ్రంగా అవుతున్న సందర్భంగా ఎండకు పనిచేయడంతో వారి గ్లూకోస్ లెవల్ పడిపోయి నిరసించిపోయి పని చేయలేని స్థితిలో ఉంటారు కాబట్టి, వారి ఆరోగ్యాలతో దృష్టిలో పెట్టుకొని ఎండ తీవ్రతను చూసి ఉదయం 5:30 పనిలో చేర్చుకొని మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు పని ముగించి ఇంటికి పంపే విధంగా అధికారులు కృషి చేసి వాళ్లకు వెసులుబాటు కల్పించే విధంగా చేయాలని అధికారులను కోరడం జరిగింది. అడిషనల్ కమిషనర్ చీ.రవి కిరణ్ గారు సానుకూలంగా స్పందించి ఎండల తీవ్రతను బట్టి సమయంలో మార్పులు చేసి ఎండ తీవ్రత కాకముందే వారి పని ముగించే విధంగా కృషి చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఎం.దశరథ్, నగర ఉపాధ్యక్షులు జి.రాములు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్లయ్య, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు అంజయ్య, సుబ్బారావు,ఎష్ట్ర. కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు. ఆలేటి ఎల్లయ్య రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి సిఐటియు **99482160520**

# మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో

**- మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో ఘనంగా హోలీ వేడుకలు.**



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఎల్బీనగర్

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యాలయ ప్రాంగణంలో రంగుల హరివిల్లు వాతావరణంతో రంగుల హోలీ పండుగ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు, బిజెపి నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి ఆనందోత్సాహాలతో రంగులు పూసుకుంటూ హోలీ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ..సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచే హోలీ పండుగను అందరితో కలిసి జరుపుకోవడం ద్వారా సమానత్వం, సోదరభావం పెరుగుతుందని తెలిపా రు.ముఖ్యంగా కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గౌరవిస్తూ వారితో కలిసి రంగులు పూసుకోవడం ప్రత్యేకంగా ఆనందదాయకమని అన్నారు.ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ సంతోషాన్ని పంచుకుంటూ హోలీ పండుగను మరింత సార్థకంగా మార్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కళ్లెం రవీందర్ రెడ్డి, డివిజన్లోని పలు కాలనీ సంక్షేమ నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు, మిత్రులు శ్రేయోభిలాషులు, బిజెపి నాయకులు, పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

# ఇఫ్తార్ మాదిరిగా హిందువులకు ప్రత్యేక కార్యక్రమాలేవి



**హైదరాబాద్, మార్చి 4:** హిందు పండుగలు, ముస్లింల పండుగల మధ్య తెలంగాణ ప్రభుత్వం తేడాలు ఎందుకు చూపిస్తోందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ (మీూా ఝుయిు ూఱఅస్త్రష్ట్ర) ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లింలకు ఇఫ్తార్ ఇచ్చినట్లుగానే హిందువుల కోసం ప్రత్యేక వేడుకలు చేసేలా కాంగ్రెస్ సర్కార్ ప్రకటన చేసేలా చూడాలని కోరారు. రంజాన్ కోసం ఇఫ్తార్ మాదిరిగా హిందువుల కోసం నవరాత్రి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ముస్లింల ఓట్ల కోసం ఇఫ్తార్ వేడుకలను చేసే నేతలకు హిందువుల ఓట్లు అవసరం లేదా అని ప్రశ్నించారు. ముస్లింల ఓట్ల గురించి టోపీ పెట్టుకొనే రాజకీయ పార్టీలకు హిందువులు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే రాజాసింగ్ సూచించారు.

# భారత రాజ్యాంగ రచనపై అపోహలు...డా.బి.ఆర్.అంబేద్కర్ పాత్ర...!

భారత రాజ్యాంగాన్ని డా.బి.ఆర్.అంబేద్కర్ ఒక్కరే రాయలేదని, 284 మంది కలిసి రాశారని ఇటీవల కొంతమంది సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యానిస్తూ ప్రజల్లో అయోమయం సృష్టిస్తున్నారు. 78 ఏళ్లుగా దేశాధినేతలు,అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా-కుల సంఘాలు,మేధావులు,నిపుణులు భారత రాజ్యాంగాన్ని రచించడంలో డా.బి.ఆర్.అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడుతూ,ప్రతి రిపబ్లిక్ డే సందర్భంగా ఆయన త్యాగాన్ని గుర్తు చేస్తుంటారు. ఇటీవల కొందరు యాంటీ- అంబేద్కరిస్టులు "రాజ్యాంగం అంబేద్కర్ ఒక్కరే రాయలేదు, 284 మంది కష్టపడి రాశారు. రాజ్యాంగ రచనా(డ్రాఫ్టింగ్) కమిటీకి అంబేద్కర్ అధ్యక్షుడు కానీ,క్రెడిట్ మొత్తం ఆయనకు ఇవ్వడం ఏమిటి?" అని తరచూ ప్రశ్నిస్తున్నారు.ప్రజలను అపోహలకు గురి చేస్తున్నారు.ఈ వాదనలో వాస్తవం ఎంత అనేది పరిశీలిస్తే...రాజ్యాంగ రచన ఒక సామూహిక ప్రక్రియ.కానీ, డా.బి.ఆర్.అంబేద్కర్ దాని ప్రధాన నిర్మాత (చీఫ్ ఆర్కిటెక్ట్) అని చరిత్ర సాక్ష్యం చెబుతుంది. ఈ వ్యాసంలో పూర్తి చారిత్రక నేపథ్యం,వాస్తవాలు,అంబేద్కర్ పాత్రను విశ్లేషించుకుందాం.రాజ్యాంగ సభ ఏర్పాటు మరియు సభ్యుల సంఖ్య1946 క్యాబినెట్ మిషన్ ప్రణాళిక ప్రకారం కాన్స్టిట్యూయెంట్ అసెంబ్లీ (రాజ్యాంగ సభ) ఏర్పడింది. మొత్తం 389 మంది సభ్యులు. 1947 విభజన తర్వాత సభ్యులు 299కి తగ్గారు.బ్రిటీష్ ఇండియా ప్రావిన్సుల నుంచి పరోక్ష ఎన్నికల ద్వారా 229 మంది,సంస్థానాల నుంచి 70 మంది నామినేట్ అయ్యారు. డిసెంబర్ 1947 నాటికి ఇదే సంఖ్య మిగిలింది. రాజ్యాంగం నవంబర్ 26,1949న ఆమోదించబడింది.జనవరి 24, 1950న 284 సభ్యులు చేతివ్రాత కాపీలపై (ఇంగ్లీష్, హిందీ) సంతకాలు చేశారు.ఈ సంతకాలు చేశారంటే వారందరూ రాజ్యాంగం"రాశారు" అని కాదు.ఆమోదించి సంతకాలు మాత్రమే చేశారు. రాజ్యాంగ సభ 11 సెషన్లు, మొత్తం 165 రోజులు (2 సంవత్సరాలు,11 నెలలు,18 రోజులు) సుదీర్ఘ చర్చలు జరిపింది.రాజ్యాంగ రచన ప్రక్రియ సామూహికతతో బహుళ సమితుల ద్వారా రూపొందించబడింది.యూనియన్ కాన్స్టిట్యూషన్ కమిటీ (నెహ్రూ అధ్యక్షుడు)ప్రావిన్షియల్ కాన్స్టిట్యూషన్ కమిటీ (పటేల్ అధ్యక్షుడు)ఫండమెంటల్ రైట్స్ కమిటీ మొదలైనవి కూడా. బి.ఎన్. రావు (కన్స్టిట్యూషనల్ అడ్వైసర్).1947 అక్టోబర్ నాటికి మొదటి రాఫ్ డ్రాఫ్ట్ సిద్ధం చేశారు.ఇది ప్రపంచ రాజ్యాంగాలు (అమెరికా, ఐర్లాండ్,బ్రిటన్) మరియు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్ 1935 ఆధారంగా ఉంది. ఆగస్టు 29,1947న డ్రాఫ్టింగ్ కమిటీ 7 మందితో ఏర్పడింది. దీనికి చైర్మన్ డా.బి.ఆర్.అంబేద్కర్ కాగా, ఎన్.గోపాలస్వామి అయ్యంగార్, అల్లాది కృష్ణస్వామి అయ్యర్, కె.ఎం.మున్షి,సయ్యద్ మహమ్మద్ సాదుల్లా, బి.ఎల్.మిట్టర్ (తర్వాత ఎన్.మాధవరావు),డి.పి. ఖైతాన్ (తర్వాత టి.టి. కృష్ణమాచారి)సభ్యులుగా ఉన్నారు.ఈ కమిటీ 141 సమావేశాలు నిర్వహించింది. అంబేద్కర్ దాదాపు అన్నిటికీ హాజరయ్యారు .టి.టి.కృష్ణమాచారి ఒక సందర్భంలో "ది బర్డెన్ ఆఫ్ డ్రాఫ్టింగ్ థిస్ కన్స్టిట్యూషన్ ఫెల్ అపాన్ డా.అంబేద్కర్ " అని అన్నారు. నవంబర్ 4, 1948న అంబేద్కర్ డ్రాఫ్ట్‌ను సభకు సమర్పించారు. తర్వాత 7,635 సవరణలు చర్చించబడ్డాయి. వీటిలో 2,473 అంగీకరించబడ్డాయి.అంబేద్కర్ గారి పాత్ర కేంద్ర బిందువ ండ్రాఫ్టింగ్‌లో డా.అంబేద్కర్ ప్రధానానాయకత్వం వహించారు.డ్రాఫ్ట్ సమర్పణ,రక్షణ,సవరణల చర్చల్లో ఆయనే దాదాపు కీలక పాత్ర పోషించారు.సామాజిక న్యాయం,అస్పృశ్యత నిర్మూలన (ఆర్టికల్ 17),రిజర్వేషన్లు, ఫండమెంటల్ రైట్స్,డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్,ఫెడరల్ స్ట్రక్చర్, పార్లమెంటరీ వ్యవస్థ,స్వతంత్ర న్యాయవ్యవస్థలను ఆయన లీగల్ ఎక్స్‌పర్టైజ్‌తో మెరుగుపరిచారు.నవంబర్ 25,1949 ముగింపు ప్రసంగంలో ఆయన స్వయంగా ఈ విధంగా చెప్పారు.."ది క్రెడిట్ థట్ ఈస్ గివెన్ టు మీ డస్ నాట్ రియల్లీ బేలోంగ్స్ టు మీ.ఇట్ బేలోంగ్స్ పార్టలీ టు సర్ బి.ఎన్.రావు అండ్ పార్టలీ టు ది మెంబెర్స్ ఆఫ్ ది డ్రాఫ్టింగ్ కమిటీ...ఐ వాస్ ఏ మేరే హాక్...ఐ ఓన్లీ ప్రేపరేడ్ ది గ్రౌండ్,ఐ ఓన్లీ సౌడ్ ది సీడ్స్..." అయినప్పటికీ,రాజేంద్రప్రసాద్ ఆయనను "స్ట్రేమోలర్ ఇంటెలెక్ట్ " అని ప్రశంసించారు.ఆయన లేకుండా ఈ సమగ్ర, సమత్వపూర్వక రాజ్యాంగం రూపొందేది కాదు."ఒక్కరే రాయలేదు" అనేది నిజమే కానీ, ఎవరూ అలా చెప్పలేదు,ఇది స్ట్రా మ్యాన్ ఫాలసీ.అంబేద్కర్ స్వయంగా బృందానికి క్రెడిట్ ఇచ్చారు."284 మంది రాశారు" అనేది అతిశయోక్తి.284 మంది ఆమోదించి సంతకం చేశారు. రాసినవారు డ్రాఫ్టింగ్ కమిటీ మరియు సభ చర్చల ద్వారా సమిష్టి సృష్టి ఫలితం.అంబేద్కర్ పాత్రను తగ్గించే ప్రయత్నాలుకొందరు "బి.ఎన్.రావు రాశాడు" అంటారు.నిజమే మిటంటే రావు మొదటి రాఫ్ డ్రాఫ్ట్ మాత్రమే ఇచ్చారు.అంబేద్కర్ నాయకత్వంలోని డ్రాఫ్టింగ్ కమిటీ దాన్ని పూర్తిగా మార్చి,395 ఆర్టికల్స్ మరియు 8 స్కెడ్యూల్స్ గా మలిచింది.చరిత్రకారులు, అధికారిక రికార్డులు,బీబీసీ , కన్స్టిట్యూషనఫిండియా.నెట్ ప్రకారం...డా.అంబేద్కర్ ప్రధాన నిర్మాత.

గంట సోమన్న,సీనియర్ జర్నలిస్ట్

# నిప్పు రవ్వతో చెలరేగిన మంటలు – బాచుపల్లిలో 33 ఫర్నీచర్ షాపులు దగ్ధం

**హైదరాబాద్ :** బాచుపల్లిలో మంగళవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. నిజాంపేట్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ నుంచి చెలరేగిన ఓ నిప్పు రవ్వ దాదాపు 30కి పైగా కుటుంబాల భవిష్యత్తును బుగ్గిపాలు చేసింది. స్థానికుల కథనం ప్రకారం మొదటగా ట్రాన్స్‌ఫార్మర్ నుంచి నిప్పు రవ్వ ఏర్పండి అది క్రమంగా మంటగా మారి దగ్గరలోని ఫర్నీచర్ షాప్‌కు అంటుకుంది. అనంతరం పక్కనే ఉన్న మరిన్ని దుకాణాలకు వేగంగా వ్యాపించింది.33 ఫర్నీచర్ దుకాణాలకు తీవ్ర నష్టం : సోఫాలు మండే స్వభావం ఉన్న వస్తువులకు మంటలు అంటుకుని ఇంకా ఎక్కువగా చేలరేగింది. ఈ ప్రమాదం కారణంగా ఏకంగా 33 ఫర్నీచర్ దుకాణాలు కాలిబూడిదయ్యాయి. ఆ ప్రాంతంలో మొత్తం 43 తాత్కాలిక దుకాణాలు ఉన్న ట్లు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో పలు ద్విచక్రవాహనాలు, సామగ్రి, డబ్బు, బంగారు ఆభరణాలు అగ్నికి ఆహుతి అయ్యాయి."ఈ అగ్నిప్రమాదంలో ఫర్నీచర్ షాప్స్ కాలిపోయాయి. రోడ్డు పక్కన ఫర్నీచర్ దుకాణాలు పెట్టుకుని తయారు చేస్తుంటారు. షెడ్డు వేసుకుని ఫర్నీచర్ వ్యాపారం చేస్తుంటారు. ప్రమాదం ధాటికి అవి కూడా కూలిపోయాయి. వాటి కింద కూడా కొన్ని మంటలు ఉన్నాయి. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. ఎవరికీ గాయాలు కాలేదు. కేవలం ఆస్తి నష్టం జరిగింది. ఈ సమ్మర్‌లో వాళ్లు షాప్స్‌కు మధ్యన కొంత గ్యాప్ మెయింటెన్ చేయాలి. అగ్నిమాపక సాధనాలు కూడా పెట్టుకోవాలి " -శ్రీనివాస్, కూకట్‌పల్లి ఏడీఎఫ్‌వోమంటల్లో షాపులను చూసి బోరున విలపించిన నిర్వాహకులు : ఒక్కో ఫర్నీచర్ షాప్‌లో సుమారు రూ.30 లక్షల విలువైన సామగ్రి ఉంటుందని దుకాణాల నిర్వాహకులు చెబుతున్నారు. సోఫాలు, బెడ్లు, కుర్చీలు, కిటికీలు, తలుపులు, ఇతర కలప వస్తువులు కూడా బాడిదయ్యాయి. కళ్ల ముందే కాలిపోతున్న విలువైన ఆస్తులను కాపా డుకోలేక నిర్వాహకులు బోరున విలపించిన తీరు చూసిన వారిని



కంటతడి పెట్టిస్తుంది. మంగళవారం రాత్రి పదిన్నర తర్వాత ఈ ప్రమాదం అకస్మాత్తుగా సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని ఆరు ఫైరింజన్లతో మంటలు అదుపు చేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోడవంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు."స్టార్టింగ్ షాప్ నుంచి మూడో షాప్ దగ్గర కరెంట్ స్తంభం ఉంది. అక్కడి నుంచి నిప్పు రవ్వ పడినట్లు తెలిసింది. నా భార్య చెప్పింది. క్షణాల్లోనే మంటలు మొత్తం వేగంగా వ్యాపించాయి. మొత్తం కాలిపోతుంటే నా భార్య ఏడుస్తూ బయటకు పరుగెత్తింది. మొత్తం 43 షాపుల్లో 33 పూర్తిగా కాలిపోయాయి. వాటిలో ఒక్కో దాంట్లో రూ.30 లక్షల విలువైన సామాగ్రి ఉంటుంది. కొన్ని షాపుల్లో ఇంకా ఎక్కువగా కూడా ఉండే అవకాశం ఉంది" -దుకాణదారుడు"మాకున్నది ఒకటే షాపు. తగలబడిపోతుందని కట్టుబట్టలతో బయటికి వచ్చాం. అన్నీ షాపుల్లో ఎన్ని కాలిపోయాయో ఏమో తెలియదు. కరెంటు వల్లే ఈ ప్రమాదం జరిగింది" -స్థానికురాలు

# హైదరాబాద్ మియాపూర్‌లో డ్రగ్స్ కలకలం



**హైదరాబాద్, మార్చి 4:** మియాపూర్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు సాఫ్ట్‌వేర్ యువకులను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పక్కా సమాచారంతో దాడులు నిర్వహించగా.. ముగ్గురు సాఫ్ట్‌వేర్ యువకులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో డ్రగ్ పెడ్లర్ హనుమంతుతో పాటు డ్రగ్స్ వినియోగిస్తున్న మహేష్, ఆదర్శ్‌లను అదుపులోకి తీసుకున్నారు.వారి నుంచి సుమారు 12.6 గ్రాముల ఎమ్‌డీఎమ్‌ఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్ మార్కెట్ విలువ దాదాపు 1.5 లక్షల రూపాయలుగా అంచనా. దర్యాప్తులో ఈ ముఠా నైజీరియన్‌ల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి.. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు తరలించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు విక్రయిస్తున్నట్లు తేలింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కొండా మురళీ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు



**వరంగల్, మార్చి :** మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళీ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పరకాల తమ అడ్డా...వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచే కొండా సురేఖ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.(బుధవారం) గీసుగొండ మండలం కొమ్మాల లక్ష్మీనంసింహస్వామి జాతరలో కొండా మురళీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వరంగల్ వేదికగా మురళీ మీడియాతో మాట్లాడారు. తన బిడ్డా కొండా సుస్మిత ఎవరినైనా ఎదిరిస్తుందని చెప్పుొచ్చారు. తనకన్నా కొండా సుస్మిత ధైర్యవంతురాలని తెలిపారు. కార్యకర్తలకు సమస్య వస్తే ఎవర్నీ వదిలిపెట్టదని అన్నారు. ఎంతటివారినైనా ధైర్యంగా ఎదుర్కొంటుందని కొండా మురళీ పేర్కొన్నారు.

# కోట్లు వెచ్చించి భవనాల నిర్మాణం వినియోగంలోకి తేవడంలో అధికారుల జాప్యం

**హైదరాబాద్ :** ప్రభుత్వ కార్యాలయాలన్నింటినీ సొంత భవనాల్లోకి మార్చాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలి సిందే. వేలల్లో, లక్షల్లో చెల్లిస్తున్న అద్దెలను ఆదా చేయడం అం దులోని దీని ప్రధాన ఉద్దేశం. కానీ వనపర్తి జిల్లాలో కోట్లు వెచ్చి ంచి ప్రారంభించిన భవనాలను మాత్రం ఇప్పటికీ విని యోగంలోకి తీసుకురాకుండా అధికారులు తీవ్రమైన కాల యాపన చేస్తున్నారు. సమీకృత కూరగాయలు, మాంసం మార్కె ట్, ఉర్దూఘర్, షాదీ ఖానా, టౌన్ హాల్ లాంటివి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పూర్తైనా అవి ఇప్పటికీ మిగిలిపోతున్నాయి.వనపర్తి జిల్లా కేం ద్రంలోని సమీకృత కూరగాయలు, మాంసం మార్కెట్‌కు సంబ ంధించిన నిర్మాణం దాదాపు రెండున్నరేళ్లలో పూర్తైంది. ఇప్పటికీ సమీకృత మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకురాలేదు. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ కలిపి అద్దెకు భారీ మొత్తంలో 81 దుకాణాల ఏర్పాటుకు సామర్థ్యం ఉంది. వాటికి అద్దెలు నిర్ణయించి టెండర్లు కూడా పిలిచారు. సుమారు 450 మంది పేర్లు నమోదు చేసు కున్నా, తీసుకోవడానికి మాత్రం ఎవరూ ముందుకు రావడం లేదు. విస్తీర్ణాన్ని బట్టి రూ. 3 వేల నుంచి నుంచి మొదలుకొని ఏడువేల వరకు అద్దెలు నిర్ణయించినా ఆ అద్దెలతో దుకాణాలు నడిపేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. అద్దెలు తగ్గించాలని



ప్రభుత్వానికి నివేదించినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటి చెబుతోంది."కిరాయి ఎక్కువగా ఉండటంతో ప్రజలు వాటిని తీసుకోవడానికి ప్రజలు సుముఖంగా లేరు. కింద ఉండే షాపులకు 3 వేలు, పైన ఉండే దుకాణాలకు 2 వేలు, బాంక్వెట్ హాల్?కు ఒక రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు అద్దె ప్రాతిపదికన ఇవ్వాలని 5 నెలల క్రితమే తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించాం. దీనిపై సరైన నిర్ణయం తీసుకుంటామని మంత్రి గారు కూడా హామీ ఇచ్చారు" -శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్బీఆర్?ఎస్? ప్రభుత్వ హయాంలో పూర్తి చేసిన షాదీ ఖానా రూ. 2 కోట్ల 80 లక్షలు వెచ్చించి సకల సదుపాయాలతో నిర్మించారు. వినియోగంలోకి మాత్రం తీసుకురాలేదు. దీంతో షాదీ ఖానా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. తలుపులు, నల్లాలు, ఇతర నిర్మాణ సామాగ్రిని అగంతకులు ఎత్తుకెళున్నారు. బయట ఫంక్షన్ హాళ్లలో వివాహాలు చేసుకోవాలంటే చిన్న హాలుకైనా వేలల్లో అద్దెలు చెల్లించాల్సి ఉంటుంది. నిరుపేదలు పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు చేసుకోవడానికి వీలుగా ఆ భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరుతున్నారు. తాళాలు వేసి అలంకార ప్రాయంగా : వనపర్తి పట్టణం నడిబొడ్డున రూ. 5.75 కోట్లతో గతంలోనే టౌన్ హాల్ నిర్మాణం పూర్తైంది. వనపర్తి అంటేనే అనేక కళలకు, కళాకారులకు పెట్టిన పేరు. అలాంటి వాళ్లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చుకోవడానికి, ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాల నిర్వాహణకు వీలుగా పట్టణ ప్రజలకు అందుబాటులో ఓ భవన నిర్మాణం చేపట్టారు. పట్టణంలో వాహనాల రద్దీని తగ్గించేందుకు బైపాస్ నిర్మాణం, ఐటీ పరిశ్రమల్ని ప్రోత్సహించి ఉద్యోగాలు కల్పించేందుకు ఐటీ పార్కు, పాలిటెక్నిక్ కళశాల భవనాల ఆధునీకరణ, నూతన భవనాల నిర్మాణం ఇలా చాలా పనులు గత ప్రభుత్వ హయాంలో మంజూరైనా ఇప్పటికీ పనులు మాత్రం ప్రారంభం కాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రయోజనాల దృష్యా కోట్లు రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన భవనాలను వితీసుకురోవాలని స్థానిక ప్రజలు కోరుతన్నారు. ఇప్పటికైనా ఆ దిశగా అడుగులు పడతాయా లేదా అనేది వేచి చూడాల్సిందే.

# చేనేత సమస్యలను పరిష్కరించాలి



**భూదాన్ పోచంపల్లి, మార్చి 04 :** చేనేత సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని భూదాన్ పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మార్కండేయ నగర్‌లో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను మున్సిపల్ చైర్మన్ శాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మునుగోడు, భువనగిరి, ఆలేరు, నల్లగొండ ప్రాంతాల్లో చేనేత కార్మికులు అధికంగా ఉన్నారని తెలిపారు. చేనేత భరోసా ఇప్పించాలని, చేనేత సొసైటీలకు రుణమాఫీ చేయించాలని కోరారు. చేనేత సంఘాలను బలోపేతం చేస్తే కార్మికులకు ఉపాధి కలిగి మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్, పోచంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత వాసుదేవ్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు గడ్డం వెంకటేశ్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, నాయకులు తడక గౌరీ శంకర్, గంజి కూరపాటి బాబు, రుద్ర సూర్యప్రకాష్, జోగు శ్రీను, కొంగరి ప్రకాష్, మెరుగు శశికళ పాల్గొన్నారు.

# కర్ల రాజేశ్ మృతిపై విచారణ జాప్యం

**నీలగిరి, మార్చి 04 :** పోలీస్ లాకప్ డెత్ లో మరణించిన కర్ల రాజేశ్ మృతిపై కొనసాగుతున్న విచారణలో జాప్యం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. బుధ్ వారం నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, విచారణ అధికారి, డీఎస్పీ జి.రవిని ఆయన కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. విచారణ అధికారిగా బాధ్యతలు చేపట్టి రెండు నెలలు అవుతున్నా రాజేశ్ కేసు విచారణలో ఎలాంటి పురోగతి లేదన్నారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఒత్తిడి మేరకే రీ పోస్టుమార్టం జరిగిందన్నారు. ఇక దాని రిపోర్టు ఎప్పుడు వస్తుందో కూడా తెలియదన్నారు. ఇప్పటికైనా అధికారులు కేసు విచారణ వేగంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.వచ్చే ఆదివారం వరకు పూర్తిస్థాయి విచా రణ చేస్తామని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారని కృష్ణ మాదిగ వెల్లడించారు.



అయితే విచారణ ఆల స్యం చేస్తే వదిలేస్తారని డిపార్ట్‌మెంట్ అధికారులు అనుకుంటే అది పొరపాటేనని, సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతే కాకుండా విచారణ చేసే అధికారులు నల్లగొ ండ జిల్లాలో ఉన్నారు కావునా ఆ ఉద్యమాన్ని ఇక్కడ కూడా నిర్వహిస్తామని ప్రకటించారు. అందుకే నాలుగు రోజులు ఎదురు చూసి సోమవారం తర్వాత ఉద్యమాన్ని మరింత పటిష్టంగా నిర్వహిస్తామని ఆయ న తెలిపారు. రాజ్యసభలో కూడా ఇద్దరు మాదిగలకు అవకాశం కల్పిం చాలన్నారు. రాజ్యసభ సీటు మాదిగలకే ఇవ్వాలిప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం నుండి భర్తీ చేయనున్న రాజ్యసభ సభ్యుల ఎంపికలో మాదిగలకు ఒక సీటు కేటాయించాలని పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డిని ఆయన కోరారు.

# బియ్యం కోసం క్యూ లైన్ల తిప్పలు తప్పినట్టే

**హైదరాబాద్ :** తెలంగాణలోని కోటి మందికి పైగా ఉన్న రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం అదిరిపోయే శుభవార్త చెప్పింది. ఎండలు ముదురుతున్న వేళ, పేద ప్రజలు ప్రతి నెలా రేషన్ షాపుల ముందు గంటల తరబడి క్యూలో నిలబడి ఇబ్బంది పడకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఒకేసారి ఏప్రిల్ నెలలోనే పంపిణీ చేయాలని నిర్ణయించారు. దీనివల్ల వేసవి తాపం నుంచి ప్రజలకు పెద్ద ఉపశమనం లభించనుంది.తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మూడు నెలల కోటా ఒకేసారి ఇవ్వనుండటంతో, కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికీ 18 కిలోల బియ్యం అందుతాయి. ఉదాహరణకు, ఒక



ఇంట్లో నలుగురు సభ్యులు ఉంటే, ఆ కుటుంబానికి ఏకంగా 72 కిలోల సన్నబియ్యం ఒకేసారి వస్తాయి. దీనివల్ల వేసవి సెలవులకు ఊర్లకు వెళ్లే వారికి లేదా ఎండ తీవ్రత వల్ల బయటకు రాలేని వారికి బియ్యం నిల్వల విషయంలో ఎటువంటి ధీమా ఉంటుంది.దీనివల్ల సర్వర్ సమస్యలు వచ్చి పంపిణీ ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. ఈ ఇబ్బందులు కలగకుండా సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసే పనిలో పౌర సరఫరాల శాఖ నిమగ్నమైంది.త్వరలోనే ఈ పంపిణీకి సంబంధించిన పూర్తి వివరాలను, తేదీలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించనుంది. ఏప్రిల్ నెలలోనే మూడు నెలల బియ్యం చేతికి వస్తుండటంతో పేద కుటుంబాల్లో సంతోషం వ్యక్తమవుతోంది. రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు, లబ్ధిదారులకు పదే పదే షాపుల చుట్టూ తిరిగే పని తప్పుతుంది.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# ఈడెన్ గార్డెన్స్ లో అసలైన సమరం




టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్‌కు చేరుకుంది. క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సెమీఫైనల్ సమరం మరికొన్ని గంటల్లో మొదలుకానుంది. రేపు (మార్చి 4) కోల్‌కతాలోని చారిత్రాత్మక ఈడెన్ గార్డెన్స్ వేదికగా సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు మొదటి సెమీఫైనల్‌లో తలపడనున్నాయి. సాధారణంగా క్రికెట్‌లో భారత్–పాకిస్థాన్ రైవల్రీ గురించి అందరూ గొప్పగా చెప్పుకుంటారు. కానీ, టీ20 వరల్డ్ కప్ చరిత్రలో కివీస్ వర్సెస్ ప్రొటీస్ మధ్య ఉన్న రికార్డులు చూస్తే ఎవరికైనా ఫ్యూజులు ఎగిరిపోవాల్సిందే. గణాంకాల ప్రకారం.. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఈ రెండు జట్లు ఇప్పటివరకు 5 సార్లు ముఖాముఖి తలపడ్డాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ ఐదు మ్యాచ్‌ల్లోనూ సౌతాఫ్రికానే విజయం వరించింది. ఒక్కసారి కూడా న్యూజిలాండ్ గెలవలేకపోయింది. ఈ సెమీఫైనల్‌లో గెలవాలంటే న్యూజిలాండ్ కేవలం సౌతాఫ్రికాతోనే కాదు, ఆ భయంకరమైన చరిత్రతో కూడా పోరాడాల్సి ఉంటుంది. ఒకవైపు చోకర్స్ ముద్ర పోగొట్టుకోవాలని సౌతాఫ్రికా, మరోవైపు ఐసీసీ టోర్నీల్లో సెమీస్ గండం దాటాలని కివీస్ పట్టుదలతో ఉన్నాయి. ప్రస్తుత టోర్నీలో సౌతాఫ్రికా ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అన్–బీటన్ టీమ్‌గా సెమీస్‌కు రావడం విశేషం.వీరి మధ్య పోరు 2007లో మొదలైంది. తొలి వరల్డ్ కప్‌లో సౌతాఫ్రికా 6 వికెట్ల తేడాతో కివీస్‌ను చిత్తు చేసింది. ఆ తర్వాత 2009లో జరిగిన మ్యాచ్‌లో కేవలం 1 పరుగు తేడాతో, 2010లో 13 పరుగుల తేడాతో, 2014లో కేవలం 2 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఉత్కంఠభరిత విజయాలను అందుకుంది. ఇక ప్రస్తుత 2026 వరల్డ్ కప్ గ్రూప్ దశలో తలపడినప్పుడు కూడా 7 వికెట్ల తేడాతో ప్రొటీస్ జట్టు ఈజీగా గెలిచేసింది. దీన్ని బట్టి చూస్తే న్యూజిలాండ్‌పై సౌతాఫ్రికాకు ఉన్న ఆధిపత్యం ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు.అయితే, ఈ సెమీఫైనల్ పోరులో న్యూజిలాండ్ తక్కువ అంచనా వేయలేం. కేన్ విలియమ్సన్ ొఒత్తిడిని జయించి చరిత్రను తిరగరాయాలని వారు భావిస్తున్నారు. మరోవైపు ఐడెన్ మార్క్రామ్ సారథ్యంలోని సౌతాఫ్రికా జట్టు అత్యుత్తమ ఫామ్‌లో ఉంది. ముఖ్యంగా వారి బౌలింగ్ విభాగం ప్రత్యర్థి బ్యాటర్లను వణికిస్తోంది. ఈడెన్ గార్డెన్స్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుందనే వార్తల నేపథ్యంలో, ఇరు జట్ల స్పిన్ వ్యూహాలు ఎలా ఉండబోతున్నాయనేది ఆసక్తికరంగా మారింది. మరి రేపు రాత్రి 7 గంటలకు మొదలయ్యే ఈ పోరులో కివీస్ పగ తీర్చుకుంటుందా? లేక సౌతాఫ్రికా తన జైత్రయాత్రను కొనసాగిస్తుందా? అనేది వేచి చూడాలి.

# టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ అంపైర్లు వీరే.



టీ20 వరల్డ్ కప్ 2026 ఇప్పుడు అత్యంత ఉత్కంఠభరితమైన చివరి దశకు చేరుకుంది. విశ్వవిజేత ఎవరో తేల్చే సెమీఫైనల్ పోరుకు రంగం సిద్ధమైంది. భారత్, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు సెమీస్ రేసులో నిలిచాయి. ఈ కీలక మ్యాచుల కోసం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అంపైర్లు, మ్యాచ్ రిఫరీల జాబితాను అధికారికంగా ప్రకటించింది. అనుభవజ్ఞులైన అంపైర్లతో కూడిన ఎమిరేట్స్ ఐసీసీ ఎలైట్ ప్యానెల్ నుంచి వీరిని ఎంపిక చేశారు.భారత క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రెండో సెమీఫైనల్ మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనుంది. భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగే ఈ బిగ్ ఫైట్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌కు ఆన్ ఫీల్డ్ అంపైర్లుగా క్రిస్ గెఫానీ, అలావుద్దీన్ పాలేకర్ వ్యవహరించనున్నారు. థర్డ్ అంపైర్‌గా అడ్రియన్ హోల్డ్‌స్టాక్, ఫోర్త్ అంపైర్‌గా పాల్ రీఫెల్ బాధ్యతలు చేపట్టనున్నారు. మ్యాచ్ రెఫరీగా ఆండీ పైక్రాఫ్ట్ పర్యవేక్షించనున్నారు. విశేషమేమిటంటే, 2024 టీ20 వరల్డ్ కప్‌లో కూడా భారత్ ఇంగ్లాండ్ సెమీఫైనల్‌కు క్రిస్ గెఫానీ అంపైరింగ్ చేశారు.అంతకంటే ముందుగా, మార్చి 4న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో సౌతాఫ్రికా, న్యూజిలాండ్ మధ్య తొలి సెమీఫైనల్ జరగనుంది. ఈ మ్యాచ్‌కు రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్, అలెక్స్ వార్ఫ్ ఆన్–ఫీల్డ్ అంపైర్లుగా ఎంపికయ్యారు. భారత అంపైర్ నితిన్ మీనన్ థర్డ్ అంపైర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నారు. రాడ్ టక్కర్ ఫోర్త్ అంపైర్‌గా, భారత మాజీ పేసర్ జవగల్ శ్రీనాథ్ మ్యాచ్ రిఫరీగా వ్యవహరించనున్నారు. నితిన్ మీనన్ తన అపారమైన అనుభవంతో థర్డ్ అంపైర్ బాధ్యతను చేపట్టడం విశేషం.ఈసారి ఐసీసీ అత్యంత జాగ్రత్తగా అంపైర్లను ఎంపిక చేసింది. గతంలో ఇంగ్లాండ్, భారత్ మ్యాచుల్లో అంపైరింగ్ చేసిన అనుభవం ఉన్న వారికే మళ్ళీ బాధ్యతలు అప్పగించారు. ముఖ్యంగా నాకౌట్ మ్యాచుల్లో చిన్న తప్పు దొర్లినా ఫలితం తారుమారయ్యే అవకాశం ఉండటంతో, నిశితంగా పరిశీలించే అంపైర్లకే ప్రాధాన్యం ఇచ్చారు. కోట్లాది మంది కళ్లు ఈ సెమీఫైనల్స్ పైనే ఉన్నాయి. గ్రౌండ్ లో ఆటగాళ్లు ఎంత ఒత్తిడిలో ఉంటారో, కీలక నిర్ణయాలు తీసుకునే అంపైర్లు కూడా అంతే బాధ్యతతో ఉండాల్సి ఉంటుంది.

# భారత టీ౨౦ చరిత్రలో సరికొత్త అధ్యాయం



భారత టీ20 క్రికెట్‌లో సరికొత్త శకం మొదలైంది. టీమిండియా డాషింగ్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ బ్యాట్‌తోనే కాదు, కెప్టెన్సీతోనూ రికార్డుల వేట మొదలుపెట్టాడు. తాజాగా అందుతున్న గణాంకాల ప్రకారం.. టీ20 ఇంటర్నేషనల్స్‌లో అత్యంత విజయవంతమైన భారత కెప్టెన్‌గా సూర్య చరిత్ర సృష్టించాడు. కేవలం విజయాల సంఖ్యలోనే కాకుండా, విజయాల శాతంలో రోహిత్ శర్మ, ఎంఎస్ ధోనీ వంటి దిగ్గజాలను వెనక్కి నెట్టి అగ్రస్థానానికి చేరుకున్నాడు. మార్చి 2026 నాటికి సూర్య సాధించిన ఈ ఘనత ఇప్పుడు క్రికెట్ లోకంలో హాట్ టాపిక్‌గా మారింది.సూర్యకుమార్ యాదవ్ ఇప్పటివరకు 50 టీ20 మ్యాచుల్లో భారత్‌కు నాయకత్వం వహించగా, అందులో ఏకంగా 40 మ్యాచుల్లో విజయం సాధించి పెట్టాడు. అంటే అతని విన్ పర్సంటేజ్ అక్షరాలా 81.25%. గతంలో ఈ రికార్డు టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ పేరు మీద ఉండేది. రోహిత్ 62 మ్యాచుల్లో కెప్టెన్సీ చేసి 50 విజయాలు (79.83%) సాధించాడు. అయితే, కనీసం 50 మ్యాచులకు ప్రాతినిధ్యం వహించిన కెప్టెన్ల జాబితాను పరిశీలిస్తే, సూర్య ఇప్పుడు అందరికంటే టాప్‌లో నిలిచాడు. విరాట్ కోహ్లీ 50 మ్యాచుల్లో 30 విజయాలతో (64.58%) మూడో స్థానంలో ఉండగా, ధోనీ 59.28% తో ఆ తర్వాతి స్థానంలో ఉన్నాడు.మైదానంలో సూర్య అనుసరిస్తున్న దూకుడు మంత్రమే ఈ విజయాలకు కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. భయం లేని ఆటతీరు, యువ ఆటగాళ్లను ప్రోత్సహించే గుణం టీమ్ ఇండియాకు కొత్త ఊపిరి పోశాయి. సూర్య నాయకత్వంలోనే భారత్ 2025 ఆసియా కప్ టైటిల్‌ను ముద్దాడింది. అంతేకాకుండా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా వంటి బలమైన జట్లపై వారి సొంత గడ్డపైనే సిరీస్ విజయాలను నమోదు చేసింది. ప్రస్తుతం జరుగుతున్న టీ20 వరల్డ్ కప్ 2026లో కూడా భారత్ సెమీఫైనల్‌కు దూసుకెళ్లడం సూర్య వ్యూహ చతురతకు నిదర్శనం.రికార్డుల పరంగా చూస్తే, సూర్య 50 మ్యాచుల్లో 40 విజయాలు సాధించి ఆఫ్ఘనిస్థాన్ మాజీ కెప్టెన్ అస్గర్ అఫ్గాన్ రికార్డును కూడా సమం చేశాడు. రోహిత్ శర్మ 2024 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత టీ20ల నుంచి రిటైర్ అయిన సంగతి తెలిసిందే. రోహిత్ పెట్టిన పునాదిని సూర్య మరింత పటిష్టం చేస్తున్నాడు. మొత్తం విజయాల సంఖ్యలో రోహిత్ (50 విజయాలు) ఇంకా ముందున్నప్పటికీ, సగటు విజయాల లెక్కలో మాత్రం సూర్యనే నెంబర్ 1. రాబోయే సెమీఫైనల్ పోరులో కూడా సూర్య సేన ఇదే జోరును కొనసాగిస్తే, భారత్‌కు మరో ప్రపంచకప్ రావడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి బ్యాడ్‌న్యూస్ బిగ్ షాక్ ఇవ్వబోతున్న కేంద్రం






ప్రైవేట్ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం బిగ్ షాక్ ఇవ్వనుందని తెలుస్తోంది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్‌వో) ఖాతాదారులకు బ్యాడ్ న్యూస్ అందించనుంది. పీఎఫ్ బ్యాలెన్స్ మొత్తంపై కేంద్ర ప్రభుత్వం వార్షిక వడ్డీ రేటును అందిస్తూ ఉంటుంది. కానీ ఈ సారి వడ్డీ రేటులో కేంద్రం కొత పెట్టనుందని తెలుస్తోంది. 2024–25 ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతం వడ్డీని ప్రకటించింది. కానీ 2025–26 ఆర్థిక సంవత్సరానికి ఇంకా ఎంత వడ్డీ ఇస్తామనేది ప్రకటించలేదు. త్వరలోనే ఈ వడ్డీ రేట్లను ప్రకటించనుండగా.. ఈ సారి తగ్గించనుందని సమాచారం. త్వరలో జరగనున్న ట్రస్టీల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే పీఎఫ్ అకౌంట్లు ఉన్నవారికి షాక్ అని చెప్పవచ్చు.ఎంత తగ్గించే అవకాశం ఉందంటే..?2025–26 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటు 8 నుంచి 8.20 శాతంగా ఉండనుందని తెలుస్తోంది. ప్రస్తుతం వడ్డీ రేటు 8.25 శాతంగా ఉండగా.. ఇందులో కొత విధించనున్నారని సమాచారం. ఈపీఎఫ్‌వోకు సంబంధించిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు వడ్డీ రేటును నిర్ణయిస్తూ ఉంటాయి. మార్చిలో ఈ ట్రస్టీల సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో వడ్డీ రేట్లను నిర్ణయించి కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదానికి పంపుతారు. ఆర్థికశాఖ అనుమతి ఇచ్చిన అనంతరం ఈపీఎఫ్‌వో అధికారికంగా వడ్డీ రేట్ల గురించి ప్రకటన విడుదల చేస్తుంది.పీఎఫ్ వడ్డీ లెక్కింపు ఎలా..?నెలవారీ ప్రాతిపదికన ఈపీఎఫ్ వడ్డీను లెక్కిస్తారు. ప్రతీ ఆర్థిక సంవత్సరం చివరిలో వీటిని జమ చేస్తారు. ఉదాహరణకు వార్షిక వడ్డీ రేటు 8.25 శాతంగా ఉంటే.. నెలవారీ రేటు సుమారు 0.688 శాతంగా ఉంటుంది. ఉద్యోగి బేసిక్ శాలరీ, డీఏలో 12 శాతం ఈపీఎఫ్‌కు జమ చేస్తారు. యజమాని వాటా 12 శాతం ఉంటుంది. ఇది రెండు భాగాలుగా విభజించబడింది. ఇందులో 8.33 శాతం ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ (ఈపీఎస్)లో జమ చేస్తారు. ఇది నెలకు గరిష్టంగా రూ. 1,250 వరకు ఉంటుంది. ఇక మిగిలిన 3.67 శాతం ఈపీఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. ఇప్పుడు వడ్డీ తగ్గించడం వల్ల పీఎఫ్ సేవింగ్స్‌పై వచ్చే వడ్డీ గత ఏడాది కంటే తక్కువగా వస్తుంది.త్వరలో కొత్త యాప్‌అటు ఏప్రిల్‌లో ఈపీఎఫ్‌వో కొత్త యాప్ రానుంది. ఈ యాప్‌లో యూపీఐ ద్వారా మనీ విత్ డ్రా చేసుకునే సౌకర్యంతో పాటు పాస్ బుక్ డీటైల్స్ చేసుకోవచ్చు. ఇక క్లెయిమ్స్ చాలా వేగంగా పరిష్కారం అవుతాయి. అలాగే ఉద్యోగులు ఫిర్యాదు చేయడానికి ఆప్షన్ ఉంటుంది. వేగంగా ఫిర్యాదులు పరిష్కరించేలా చర్యలు చేపడతారు. ఈ యాప్‌లో పీఎఫ్ సేవలు అన్నీ ఒకేచోట అందుబాటులో ఉండనున్నాయి.

# పాన్ కార్డు ఉన్నవారికి సూపర్ ఛాన్స్.




దేశంలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించాలంటే పాన్ కార్డు అనేది తప్పనిసరి అనే విషయం అందరికీ తెలిసిందే. ఈ డాక్యుమెంట్ లేకపోతే ఎలాంటి ఆర్థిక సర్వీసులు పొందలేము. బ్యాంక్ అకౌంట్ పొందటం దగ్గర నుంచి ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైలింగ్ వరకు ప్రతీ పనికి ఇది అవసరమే. దీంతో పాన్ కార్డులోని వివరాలు సరిగ్గా ఉంచుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ తప్పుగా ఉంటే సులువుగా మార్చుకోవచ్చు. పాన్ కార్డు సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లోనే వివరాలను మార్చుకునే అవకాశాన్ని కల్పిస్తోంది ఆదాయపు పన్ను శాఖ. ఈ డిజిటల్ సేవల ద్వారా మీరు పేరు, డేట్ ఆఫ్ బర్త్, ఫొటో, డిజిటల్ సిగ్నేచర్, తండ్రి పేరు లాంటి వివరాలు అన్నీ మార్చుకోవచ్చు. అలాగే ఈ–పాన్ పీడీఎఫ్ ఫైల్‌ను సెకన్లలోనే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇప్పుడు ఫొటో, డిజిటల్ సంతకాన్ని ఎలా మార్చుకోవాలో ఒకసారి చూద్దాం.ఫొటోను మార్చుకోవడం ఎలా అంటే..?–టీఐఎన్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి –ఛేంజెస్ లేదా కరెక్షన్ ఇన్ ఎగ్జిటింగ్ పాన్ డేటా అనే ఆప్షన్‌పై క్లిక్ చేయండి –అప్లికేషన్ టైప్‌లో అనే కేటగిరిని ఎంచుకోండి –మీ పేరు, డేట్ ఆఫ్ బర్త్, ఈమెయిల్ ఐడీ, మొబైల్ నెంబర్, పాన్ నెంబర్ ఎంటర్ చేయండి –ఫారంను సబ్మిట్ చేయండి –ఈ–సైన్ ప్రాసెస్ ద్వారా స్కాన్డ్ కాపీస్ సబ్మిట్ చేయడం లేదా ఫిజికల్ డాక్యుమెంట్స్ అనే ఆప్షన్‌ను ఎంచుకోండి –ఐడెంటిటీ ప్రూఫ్, అడ్రస్ ప్రూఫ్, డేట్ ఆఫ్ బర్త్, పాన్ కాపీ, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, స్కాన్డ్ సిగ్నేచర్ అప్‌లోడ్ చేయండి –యూపీఐ, క్రెడిట్, డెబిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్ ద్వారా పేమెంట్ చేసి అక్‌నాలెడ్జ్‌మెంట్ కాపీని డౌన్లోడ్ చేసి పెట్టుకోండి.డిజిటల్ సిగ్నేచర్ అప్డేట్ చేసుకోవడమెలా..?–ఎన్ఎస్‌డీఎల్ పోర్టల్‌కు వెళ్లండి –ఛేంజెస్ లేదా కరెక్షన్ ఇన్ ఎగ్జిటింగ్ పాన్ డేటా ఆప్షన్‌పై క్లిక్ చేయండి –పేరు, డేట్ ఆఫ్ బర్త్, ఈమెయిల్ ఐడీ, మొబైల్ నెంబర్, పాన్ నెంబర్ ఎంటర్ చేయండి –ఈ–సైన్ ప్రాసెస్ ఆప్షన్‌ను ఎంచుకోండి ఆధార్‌తో పాటు మిగతా వివరాలు నమోదు చేయండి –సిగ్నేచర్ మిస్‌మ్యాచ్ బాక్స్‌పై క్లిక్ చేయండి –తల్లిదండ్రుల వివరాలు నమోదు చేయండి –ఐడెంటిటి ప్రూఫ్, అడ్రస్ ప్రూఫ్, డేట్ ఆఫ్ బర్త్, పాన్ కార్డ్ కాపీతో పాటు కొత్త సిగ్నేచర్ కాపీని అప్‌లోడ్ చేయండి –డిజిటల్ విధానంలో పేమెంట్ చేసి ప్రొసీడ్ అవ్వండి –అక్‌నాలెడ్జ్‌మెంట్ స్లిప్‌ను అప్ లోడ్ చేయండి

# బంగారం కొనుగోలు చేయాలనుకుంటున్నారా.



భారతీయ సంస్కృతిలో బంగారం, వెండిలకు ఉన్న ప్రాముఖ్యత అపారం. నిరంతరం పెరుగుతూ సామాన్యులకు దూరమైన ఆభరణాల ధరలు, ఇటీవల భారీగా తగ్గాయి. బంగారం ధర రూ.1,100, వెండి ధర రూ.10,000 తగ్గడం కొనుగోలుదారులకు గొప్ప శుభవార్త. ప్రస్తుతం ఆభరణాలు కొనేందుకు లేదా పెట్టుబడి పెట్టేందుకు ఇది మంచి అవకాశంగా నిపుణులు భావిస్తున్నారు.భారతీయ సంస్కృతిలో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. వివాహాల సమయంలో అయితే బంగారానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అందువల్ల ప్రతి సంతోషకరమైన క్షణంలో ప్రతి ఒక్కరూ బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు. భారతీయ సంస్కృతిలో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. వివాహాల సమయంలో అయితే బంగారానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అందువల్ల ప్రతి సంతోషకరమైన క్షణంలో ప్రతి ఒక్కరూ బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు.కానీ గత కొన్ని రోజులుగా నిరంతరం పెరుగుతున్న బంగారం ధర అందరికీ అందుబాటులో లేకుండా పోయింది. అయితే తాజాగా బంగారం ధర తగ్గింది. బంగారం కొనాలనుకుంటున్న వారికి ఇది మంచి సమయంగా చెప్పొచ్చు.కానీ గత కొన్ని రోజులుగా నిరంతరం పెరుగుతున్న బంగారం ధర అందరికీ అందుబాటులో లేకుండా పోయింది. అయితే తాజాగా బంగారం ధర తగ్గింది. బంగారం కొనాలనుకుంటున్న వారికి ఇది కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు.కానీ గత కొన్ని రోజులుగా మంచి సమయంగా చెప్పొచ్చు.గత సంవత్సరం నుండి బంగారం, వెండి ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గతంలో వేల రూపాయలు ఖరీదు చేసే బంగారం ఇప్పుడు లక్షల రూపాయలకు అమ్ముడవుతోంది. అయితే ఇప్పుడు బంగారం ధరలు ఎంత తగ్గాయో తెలుసుకుందాం.. నుండి బంగారం, వెండి ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గతంలో వేల రూపాయలు ఖరీదు చేసే బంగారం ఇప్పుడు లక్షల రూపాయలకు అమ్ముడవుతోంది. అయితే ఇప్పుడు బంగారం ధరలు ఎంత తగ్గాయో తెలుసుకుందాం..మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. బంగారం ధర రూ.1,100 తగ్గగా.. వెండి ధర రూ.10,000 వరకు తగ్గింది. మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. బంగారం ధర రూ. 1,100 తగ్గగా.. వెండి ధర రూ.10,000 వరకు తగ్గింది.ఈ తగ్గుదలతో బంగారం, వెండి ధరలు సామాన్యులకు కాస్త అందుబాటులోకి వచ్చినట్లు భావించాలి. బంగారం ధరలు జీఎస్టీతో సహా రూ.1 లక్ష 59 వేల 135కి చేరుకున్నాయి. వెండి ధరలు జీఎస్టీతో సహా రూ.2 లక్షల 52 వేల 350కి చేరుకున్నాయి.ఈ తగ్గుదలతో బంగారం, వెండి ధరలు సామాన్యులకు కాస్త అందుబాటులోకి వచ్చినట్లు భావించాలి. బంగారం ధరలు జీఎస్టీతో సహా రూ.1 లక్ష 59 వేల 135కి చేరుకున్నాయి. వెండి ధరలు జీఎస్టీతో సహా రూ.2 లక్షల 52 వేల 350కి చేరుకున్నాయి.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

## బంపర్ ఆఫర్ కొట్టేసిన బాలీవుడ్ బ్యూటీ..



ఇతర భాషల నుంచి చాలా మంది ముద్దుగుమ్మలు మన దగ్గరకు వచ్చి స్టార్స్ గా మారుతున్నారు. తెలుగు అమ్మాయిలకు మంచి అవకాశాలు వస్తున్నా కూడా ఇతర భాషల హీరోయిన్స్ మన దగ్గర స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. కన్నడ నుంచి వచ్చిన రష్మిక మందన్న తెలుగు సినిమాలతోనే విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది.అలాగే హిందీ నుంచి వచ్చిన మృణాల్ మన దగ్గర టాప్ హీరోయిన్.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతో మంది పేర్లు లిస్ట్ లో ఉంటాయి. అయితే ఇతర భాషల నుంచి వచ్చిన అందరు హీరోయిన్స్ సక్సెస్ అవ్వరూ.. కొంతమంది మాత్రం బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్ అందుకుంటూ ఉంటారు. దాంతో తిరిగి తమ ఇండస్ట్రీకి చెక్కేస్తుంటారు. అలానే ఓ అమ్మడు తెలుగులో రెండు సినిమాలు చేసింది.అలాగే హిందీ నుంచి వచ్చిన మృణాల్ మన దగ్గర టాప్ హీరోయిన్.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతో మంది పేర్లు లిస్ట్ లో ఉంటాయి. అయితే ఇతర భాషల నుంచి వచ్చిన అందరు హీరోయిన్స్ సక్సెస్ అవ్వరూ.. కొంతమంది మాత్రం బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్ అందుకుంటూ ఉంటారు. దాంతో తిరిగి తమ ఇండస్ట్రీకి చెక్కేస్తుంటారు. అలానే ఓ అమ్మడు తెలుగులో రెండు సినిమాలు చేసింది.రెండు పెద్దగా ప్రేక్షకులను మెప్పించలేదు.. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.?తెలుగులో డిజాస్టర్ అందుకుంది.. బాలీవుడ్ లోనూ పెద్దగా హిట్స్ లేవు. ఆయినా కూడా ఇప్పుడు ఓ బడా హీరో పిలిచి మరి ఛాన్స్ ఇచ్చాడు ఆ అమ్మడికి.. ఇంతకూ ఆమె ఎవరో కాదు.. బాలీవుడ్ పొడుగుకాళ్ల సుందరి కృతి సనన్.రెండు పెద్దగా ప్రేక్షకులను మెప్పించలేదు.. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.?తెలుగులో డిజాస్టర్ అందుకుంది.. బాలీవుడ్ లోనూ పెద్దగా హిట్స్ లేవు. ఆయినా కూడా ఇప్పుడు ఓ బడా హీరో పిలిచి మరి ఛాన్స్ ఇచ్చాడు ఆ అమ్మడికి.. ఇంతకూ ఆమె ఎవరో కాదు.. బాలీవుడ్ పొడుగుకాళ్ల సుందరి కృతి సనన్.ాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ గురించి చెప్పక్కర్లేదు. ఇప్పుడు హిందీలో సెటిల్ అయిన భామ.. ముందుగా తెలుగులోనే నటించింది. మహేష్ బాబు, సుకుమార్ కాంబోలో వచ్చిన 1 నేనొక్కడినే చిత్రంతో నటిగా తెరంగేట్రం చేసింది. ఆ సినిమా పెద్దగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది.బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ గురించి చెప్పక్కర్లేదు. ఇప్పుడు హిందీలో సెటిల్ అయిన భామ.. ముందుగా తెలుగులోనే నటించింది. మహేష్ బాబు, సుకుమార్ కాంబోలో వచ్చిన 1 నేనొక్కడినే చిత్రంతో నటిగా తెరంగేట్రం చేసింది. ఆ సినిమా పెద్దగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది.ఆతర్వాత నాగచైతన్యతో కలిసి దోచేయ్ అనే సినిమా చేసింది. ఈ సినిమా డిజాస్టర్ అవ్వడంతో బాలీవుడ్ షిఫ్ట్ అయ్యి అక్కడే వరుస సినిమాల్లో నటిస్తుంది. మొన్నామధ్య ప్రభాస్ తో కలిసి ఆదిపురుష్ అనే సినిమా చేసింది. రామాయణం నేపథ్యంలో వచ్చిన ఈ సినిమా డబుల్ డిజాస్టర్ అయ్యింది. ఇక ఇప్పుడు ఈ అమ్మడికి సుకుమార్ ఛాన్స్ ఇచ్చారని తెలుస్తుంది. సుకుమార్, రామ్ చరణ్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాలో కృతి సనన్ హీరోయిన్ గా నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. ఆతర్వాత నాగచైతన్యతో కలిసి దోచేయ్ అనే సినిమా చేసింది. ఈ సినిమా డిజాస్టర్ అవ్వడంతో బాలీవుడ్ షిఫ్ట్ అయ్యి అక్కడే వరుస సినిమాల్లో నటిస్తుంది. మొన్నామధ్య ప్రభాస్ తో కలిసి ఆదిపురుష్ అనే సినిమా చేసింది. రామాయణం నేపథ్యంలో వచ్చిన ఈ సినిమా డబుల్ డిజాస్టర్ అయ్యింది. ఇక ఇప్పుడు ఈ అమ్మడికి సుకుమార్ ఛాన్స్ ఇచ్చారని తెలుస్తుంది. సుకుమార్, రామ్ చరణ్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాలో కృతి సనన్ హీరోయిన్ గా నటిస్తుందని టాక్ వినిపిస్తుంది.

## అభిమానులకు షాకిచ్చిన యష్.. టాక్సిక్ సినిమాకు ఊహించని నిర్ణయం..




కన్నడ రాకింగ్ స్టార్ యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ టాక్సిక్. కేజీఎఫ్ 1, 2 చిత్రాల తర్వాత ఈ హీరో నటిస్తున్న సినిమా కావడంతో ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన గ్లింప్స్, టీజర్ సినిమాపై మరిన్ని అంచనాలు క్రియేట్ చేశాయి. ఈ చిత్రాన్ని మార్చి 19న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ క్రమంలోనే మరికొన్ని రోజుల్లో ఉగాది కానుకగా ఈ సినిమా అడియన్స్ ముందుకు రావాల్సి ఉంది. కానీ ఇప్పుడు చిత్రయూనిట్ ఊహించని నిర్ణయం తీసుకుంది. ఈ సినిమా విడుదలకు మరికొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండగా.. తాజాగా ఈ చిత్రాన్ని వాయిదా వేసినట్లు మేకర్స్ ప్రకటించారు. అంతేకాదు కొత్త తేదీని సైతం వెల్లడించారు. ఈ చిత్రాన్ని జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు.పశ్చిమ ఆసియా దేశాల్లో యుద్ధ భయం పెరుగుతుంది. ఈ సంక్షోభం ఇంకా పరిష్కారం అయినట్లు కనిపించడం లేదు. అబుదాబి వంటి ప్రదేశాలలో దాడులు జరుగుతున్నాయి. ఈ కారణంగానే టాక్సిక్ సినిమాను వాయిదా వేస్తున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. మార్చి 8న ఈ సినిమా ట్రైలర్ విడుదల కావాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన సన్నహాలు సైతం పూర్తయ్యాయి. అయితే ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా సినిమా వాయిదా పడింది.మరోవైపు ధురంధర్ 2 సైతం అటు గల్ఫ్ దేశాలలో విడుదల కావడం లేదు. ఇక భారతదేశంలో మాత్రం ఈ సినిమాకు లైన్ క్లియర్ అయిపోయినట్లే. గతేడాది డిసెంబర్ లో ఎలాంటి హడావిడి లేకుండా విడుదలైన ధురంధర్ సినిమా సంచలనం సృష్టించింది. ఏకంగా రూ.1000 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఇదిలా ఉంటే టాక్సిక్ చిత్రాన్ని 'కెవిఎన్' నిర్మిస్తోంది. ఈ చిత్రానికి యష్ కూడా నిర్మాత. ఇందులో మొత్తం ఐదుగురు హీరోయిన్లు నటిస్తున్నారు.

## అప్పుడు దుబాయ్‌లో ఐటీ ప్రొఫెషనల్.. ఇప్పుడు తోపు హీరో.



దుల్కర్ సల్మాన్ ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. మలయాళీ సూపర్ స్టార్ మమ్ముట్టి తనయుడిగా తెరంగేట్రం చేసి.. ఇప్పుడు స్టార్ హీరోగా మారాడు. హీరోగా తనదైన శైలీలో రాణిస్తున్నాడు. మలయాళంలో అనేక హిట్ చిత్రాల్లో నటించిన ఆయన.. మహానటి సినిమాతో తెలుగు తెరకు పరిచయమయ్యాడు. అయ్యాడు. ఆ తర్వాత తెలుగులో పలు సినిమాల్లో నటించిన ఆయన.. చివరగా లక్కీ భాస్కర్ సినిమాతో భారీ విజయాన్ని అందుకున్నారు. మలయాళం, తమిళం, తెలుగు సంపాదించుకున్నారు. ప్రస్తుతం ఆకాశంలో ఒక తారా, ఐయామ్ గేమ్, లోకా సీక్వెల్స్ చేస్తున్నారు. అయితే సినిమాల్లోకి రాకముందు ఆయన ఐటీ ప్రొఫెషనల్ గా పనిచేశాడు. ఆ తర్వాత నటనపై ఆసక్తితో సినిమాల్లోకి అడుగుపెట్టారుమలయాళ చిత్ర పరిశ్రమలో అత్యధిక పారితోషికం పొందే ప్రముఖ నటులలో ఒకరిగా ఎదిగారు. కథలను ఎంచుకోవడంలో దుల్కర్ సల్మాన్ చూపించే సంయమనం, పాత్రలలో ఆయన ప్రదర్శించే వైవిధ్యం అతన్ని పాన్-ఇండియా స్టార్‌గా మార్చాయి. దుల్కర్ సల్మాన్ సినిమాల్లో స్టార్ నటుడు మాత్రమే కాదు, విజయవంతమైన చిత్ర నిర్మాత, తెలివైన వ్యాపారవేత్త కూడా. అతను తన సొంత భారీ ఆర్థిక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నాడు. ఒక్క సినిమా కోసం దాదాపు రూ.10 కోట్లకుపైగానే పారితోషికం తీసుకుంటారు. అలాగే యాడ్స్, ఓటీటీ ఒప్పందాల ద్వారా సంవత్సరానికి రూ.10 కోట్ల వరకు సంపాదిస్తారని సమాచారం. ప్రస్తుతం ఆయన ఆస్తుల విలువ రూ.57 కోట్లకు పైగానే ఉంటుందని సమాచారం.దుల్కర్ సల్మాన్ సొంతంగా వేఫేరర్ ఫిల్మ్స్ అనే నిర్మాణ సంస్థను ప్రారంభించారు. ఈ బ్యానర్ పై 'సెల్యూట్', 'వాల్మ్', 'కింగ్ ఆఫ్ గోటా', లోకా చాప్టర్ 1 చంద్ర వంటి చిత్రాలను నిర్మించారు. లోకా చిత్రం దాదాపు రూ.30 కోట్లతో నిర్మిస్తే రూ.300 కోట్లకు పైగానే వసూల్లు రాబట్టింది. దుల్కర్ సల్మాన్ రియల్ ఎస్టేట్ రంగంలో అత్యధిక పెట్టుబడులు పెట్టాడు. వాటిలో కొచ్చిలో రూ.100 కోట్ల విలువైన ఇల్లు, దుబాయ్ లో రూ.14 కోట్ల విలువైన పెంట్ హౌస్ ఉన్నాయి. దుల్కర్ సల్మాన్ కు ఆటోమొబైల్స్ అంటే చాలా ఇష్టం. అతనికి కోట్ల విలువైన లగ్జరీ కార్లు ఉన్నాయి. దుల్కర్ కార్ల కలెక్షన్‌లో ఫెరారీ 458 స్పైడర్, పోర్స్చే 911 కారెరా ఎస్, మెర్సిడెస్-బెంజ్ ాావీ+ +63, దీవీఊ ఱ8, రేంజ్ రోవర్ వోగ్ ఉన్నాయి.

## బాబోయ్.. దృశ్యం సినిమాను మించిన ట్విస్టులు.



సాధారణంగా చాలా సినిమాలు థియేటర్లలో సూపర్ హిట్ అయ్యాయి. కానీ బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందన తెచ్చుకున్న పలు చిత్రాలు ఓటీటీలో మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. కానీ మీకు తెలుసా.. ? ఒక సినిమా మాత్రం అటు థియేటర్లలో, ఇటు ఓటీటీలో రెండింటిలోనూ సూపర్ హిట్ అయ్యింది. అది అభిమానుల దృష్టిని ఆకర్షించింది. ఈ సినిమాలో ఇప్పటివరకు మొత్తం మూడు భాగాలు విడుదలైన భారీ విజయాన్ని సాధించాయి. ఓటీటీలో థ్రిల్లింగ్ సినిమాలు చూడడానికి ఇష్టపడేవారికి ఈ మూవీ స్పెషల్ ట్రీట్ అనే చెప్పాలి. మనం ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న సినిమా పేరు 'హిట్ ది ఫస్ట్ కేస్'. డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ సినిమా 2020లో విడుదలైంది. విశ్వక్ సేన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీకి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది.'హిట్ ది ఫస్ట్ కేస్' చిత్రంలో రుహాని శర్మ కథానాయికగా నటించింది. క్రైమ్ థ్రిల్లర్ డ్రామాగా వచ్చిన ఈ మూవీ ప్రస్తుతం ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంది. సినిమా విషయానికి వస్తే.. హీరో విశ్వక్ సేన్ ఒక పోలీస్ ఆఫీసర్. తన ప్రియురాలితో గొడవల కారణంగా విడిపోతాడు. ఆకస్మాత్తుగా ఒకరోజు అతని స్నేహితురాలు కనిపించకుండా పోతుంది. ఆమెలాగే మరో యువతి సైతం కిడ్నాప్ అవుతుంది. గుర్తిస్తాడు హీరో. ఈ కేసులపై దర్యాప్తు ప్రారంభిస్తాడు. ఆ సమయంలోనే అమ్మాయిలను ఎవరు కిడ్నాప్ చేసారు? చివరికి వాళ్ళు దొరికారా? లేదా? ఇదే ఈ సినిమా కథ.ఉత్కంఠభరితమైన స్క్రీన్ ప్లే ప్రేక్షకులను ఆద్యంతం సినిమాపై ఆసక్తిని కలిగిస్తుంది. ముఖ్యంగా దృశ్యం సినిమాను మించిన ట్విస్టులతో సాగుతుంది. హీరో విశ్వక్ సేన్, హీరోయిన్ రుహానీ శర్మ తదితరులు అద్భుతమైన నటనను కనబరిచారు. ఉత్కంఠభరితంగా సాగే కథలో క్లైమాక్స్ సన్నివేశం ఆశ్చర్యకరంగా మారుతుంది. ప్రస్తుతం ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ ఓటీటీలో అందుబాటులో ఉంది. ఇక ఈ సినిమా తర్వాతి రెండు భాగాలు, హిట్ 2, హిట్ 3 సైతం బ్లాక్ బస్టర్ హిట్ అయ్యాయి.

## వేదం, మిరపకాయ్ సినిమాల్లో నటించిన దీక్షా సేత్ గుర్తుందా



పుట్టింది ఢిల్లీలో అయినా, పెరిగింది మాత్రం భారతదేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో. ఒకప్పుడు 'వేదం' వంటి సినిమాలతో యూత్ కలల రాజకుమారిగా వెలిగిన ఆ సుందరి ప్రయాణం ఇప్పుడు ఒక కొత్త మలుపు తీసుకుంది. ఆమె ఒకప్పుడు టాలీవుడ్ లో మోస్ట్ ప్రామిసింగ్ హీరోయిన్. 'స్టైలిష్ స్టార్' సరసన ఒక వినూత్నమైన పాత్రలో కనిపించి మెప్పించింది. సముద్ర గర్భంలో దాగి ఉన్న ప్రాచీన ఓడల శకలాలను, చరిత్రను వెలికితీసే 'మెరైన్ ఆర్కియాలజిస్ట్' అవ్వాలని కలలు కనింది. కానీ విధి మరోలా తలచింది. ఒక కాలేజ్ ఈవెంట్ లో ఆమెను చూసిన ఒక స్కౌట్, ఆమె జీవిత గమనాన్నే మార్చేశారు. అలా వెండితెరపై 'పూజ'గా మన ముందుకు వచ్చిన ఆ అందాల నటి మరెవరో కాదు.. దీక్షా సేత్.1990 ఫిబ్రవరి 14న ఢిల్లీలో జన్మించిన దీక్షా సేత్ బాల్యం అంతా ప్రయాణాలతోనే గడిచింది. ఆమె తండ్రి ఐటీసీ లిమిటెడ్ లో పనిచేయడం వల్ల ఆయనకు తరచుగా బదిలీలు అయ్యేవి. ఫలితంగా ముంబై, చెన్నై, కోల్‌కతా, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ ఇలా భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో ఆమె నివసించింది. కేవలం ఇండియాలోనే కాదు, కొన్నాళ్లు నేపాల్‌లోని ఖాట్మండులో కూడా ఉంది. ఈ భిన్నమైన వాతావరణాల్లో పెరగడం వల్ల ఆమెకు విభిన్న సంస్కృతులపై అవగాహన పెరిగింది.

## ఆ సినిమా తర్వాత ఆఫర్స్ వస్తాయనుకున్నా..



బిగ్ బాస్ పుణ్యమా అని నటుడు క్రేజ్ మరింత పెరిగింది. ఎన్నో సినిమాల్లో నటించిన భరణి.. విలన్ గా మెప్పించాడు. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో నటించి మెప్పించాడు. బిగ్ బాస్ సీజన్ 9లో పాల్గొన్నాడు భరణి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో భరణి మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. భరణి శంకర్ బిగ్ బాస్ రియాలిటీ షోల ప్రభావం గురించి మాట్లాడుతూ.. బిగ్ బాస్ హౌస్ లోకి వెళ్ళే ముందు, బయటకు వచ్చిన తర్వాత కంటెస్టెంట్ల ప్రవర్తనలో మార్పులుంటాయని అన్నాడు భరణి. రియాలిటీ షో అనేది కేవలం ఒక ప్లాట్‌ఫాం మాత్రమేనని, ఇది ఒక నటుడికి నేరుగా స్టార్‌డమ్‌ను తెచ్చిపెట్టదని అన్నాడు భరణి. రియాలిటీ షోలలో కంటెస్టెంట్లు తమ నిజమైన వ్యక్తిత్వాన్ని చూపిస్తారని, నవదీప్ వంటి నటులు ఇప్పటికే తమకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకుని బిగ్ బాస్‌కు వచ్చి, ఆ తర్వాత కూడా తమ కెరీర్‌ను కొనసాగించారని అన్నాడు భరణి. కొత్తగా వచ్చే నటీనటులు రియాలిటీ షోల నుండి బయటకు వచ్చిన తర్వాత అవకాశాల కోసం సొంతంగా కృషి చేయాల్సి ఉంటుందని అన్నాడు భరణి.తన కెరీర్ గురించి మాట్లాడుతూ, భరణి శంకర్ టీవీలో అనేక సీరియల్ ప్రాజెక్ట్‌లు చేశానని, 2020 నుండి సినిమాలు, వెబ్ సిరీస్‌లు కూడా చేస్తున్నారని తెలిపాడు. బాహుబలి 1 లో ఒక వెంకటేష్ నటించిన గోపాల గోపాల చిత్రంలో మంచి నెగటివ్ పాత్ర (మిథున్ చక్రవర్తి పాత్రను ఎగ్జిక్యూట్ చేసేది) చేసిన తర్వాత తనకు మంచి ఆఫర్లు వస్తాయని ఆశించానని తెలిపాడు. అయితే, ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదని, అయినప్పటికీ తాను నిరాశపడలేదని, తన ప్రయత్నాలను కొనసాగిస్తున్నానని అన్నాడు.

Printed, Published & Owned by BATTU LAXMI NARAYANA ; Printed at BATTU PRINTERS, PLOT NO 30 .ROAD NO 2. MADHRA NAGAR. MANSURABAD .LBNAGAR R R DIST., TELANGANA,
Published from BATTU.PUBLICATIONS, H.NO PLOT NO 30 .ROAD NO 2. MADHRA NAGAR. MANSURABAD .LBNAGAR, R R DIST. Editor: BATTU LAXMI NARAYANA, CELL:9951693876